


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

శుక్రవారం, 26 డిసెంబర్ 2025

పేజీలు 16


బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాళ్ గ్రామంలో బళ్లారి ఆర్ అండ్ బీ రోడ్డు పక్కన 227 సర్వే నెంబర్లో వున్న 5.36 ఎకరాల అసైన్డ్ భూమిని గతంలో ఓ కరణం ఓ మహిళకు దారాదత్తం చేశాడు. ఆమె ఆ భూమి వైపు కూడా రాలేదు. ఆమె మరణానంతరం ఆమె కోడలు తన భూమి అంటూ అందులో సగం భూమిని తన పేర చేయించుకున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇందులోను కుట్ర దాగి వుంది. అయితే మిగిలిన సగం భూమి కూడా ప్రస్తుతం ముగ్గురు వ్యక్తుల ఆక్రమణలో వుంది. సినిమా థియేటర్ యజమాని కణేకల్లు వైస్ ఎంపీపీ ఫక్రుద్దీన్ 60 సెంట్లు ఆక్రమించుకోగా, రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకుని జన్మభూమి కమిటీ సభ్యురాలు రామలక్ష్మమ్మ పేరిట 40 సెంట్లు వెబ్ ల్యాండ్లో చేర్చినట్లు తెలిసింది.

## ఉద్దేహాళ్‌లో ఓ టీడీపీ నాయకుడి

# భూ దందా..

దేవాలయానికి చెందిన 60 సెంట్ల భూమి స్వాహా కు యత్నం

వంతపాడుతున్న రెవెన్యూ అధికారులు

దేవాలయ భూమి కబ్జాను వ్యతిరేకిస్తున్న స్థానిక టీడీపీ నాయకులు



మిగిలిన 1.50 ఎకరా భూమిని టీడీపీకి చెందిన మరోవ్యక్తి ఆక్రమించుకుని, వరిపంట సాగు చేశాడు. ఆక్రమణ దారులతో కుమ్మక్కయిన రాజకీయనాయకులు ఈ భూములను విక్రయించ డానికి సమాయత్తం అయ్యారు. వచ్చిన సొమ్మును వాటాలు వేసుకోవడానికి ప్రణాళిక రచించారు.

రాయదుర్గం, మేజర్ న్యూస్

ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని షెడ్లు వేస్తున్న టీడీపీ నాయకుడు

04



## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..

వంద మంది లబ్ధిదారులకు 35.56 లక్షల విలువగల చెక్కుల పంపిణీ.

**తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన 100 మంది లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 35.56లక్షల విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేద ప్రజల ఆరోగ్యానికి, పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ప్రతి పేదవారికి ఉచిత వైద్యం అందాలన్నారు, ప్రతి పేదవారి ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ఆపదలో ప్రతి కుటుంబాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవాలని అనే బలమైన సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

మిగతా 2లో




ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో

## కిట్లు కరువు

శస్త్ర చికిత్సకు ముందు టెస్టులు చేయాలంటే ప్రైవేటుకు దిక్కు

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దారుణం
- మేల్కొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికార వర్గాలు
- గత పది రోజులుగా ఇదే పరిస్థితి..
- టెస్టింగ్ టూల్స్ కావాలని అడిగితే నో స్టాక్ అంటూ నివేదికలు
- చోద్యం చూస్తున్న వైనంపై సర్వత్రా విమర్శలు

08

## సమస్యలతో షాక్ తగులుతున్నా

# కదలరా?

ప్రమాదకరంగా విద్యుత్ నియంత్రికలు ఉన్న పట్టించుకోరు

చేతికందెంతో ఎత్తులో విద్యుత్ తీగల ఉన్న స్పందించరు

విద్యుత్ స్తంభాలు ఇళ్ల ముందర, పడడానికి సిద్ధంగా ఉన్నా అటువైపు కూడా చూడరు

నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న గుంతకల్ విద్యుత్ ఏఈలు

ప్రజలు సమస్యలతో విద్యుత్ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన తీరడం లేదు..

ఏఈలపై ఎందరో ఫిర్యాదులు చేసిన చర్యలు శూన్యం




ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాల్సింది విద్యుత్ అధికారులు. అలాంటిది వారి నిర్లక్ష్యం వల్ల విద్యుత్ సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నారు. కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయి ప్రభు వాటిని తీర్చండి అని కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్యలు తీరడం లేదు. కొన్నిసార్లు కార్యాలయంలో ఏఈలు అందుబాటులో ఉండడం లేదు. మరికొన్నిసార్లు అందుబాటులో ఉన్న సమస్యలు విన్నా వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని చెప్పవచ్చు. విద్యుత్ సమస్యలపై ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన అవి అలాగే ఉన్నాయి తప్ప తీరడం లేదు.

గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్

03

## దొనస్వామిని సన్మానించిన ఐపార్సపల్లి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ : శాసనసభ్యులు సురేంద్రబాబు ఆధ్వర్యంలో రాజకీయ సీనియర్ నాయకుడు, అనుభవం ఉన్న వ్యక్తి తెలుగుదేశం పార్టీలో చేరిన సందర్భంగా తన ఇంటి దగ్గరికి పోయి సన్మానించడం జరిగింది. సురేంద్రబాబు చేసేటటువంటి అభివృద్ధిని చూసి మీరు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడిగా అవడం చాలా సంతోషం ఉంది.మీలాంటి సీనియర్లు మాలాంటి యువకులకు ఎల్లప్పుడూ సలహాలు ఇవ్వాలని కోరుకుంటున్నాం అని ఐపాస్పల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలియజేశారు.

## బొమ్మనహల్ మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలంలో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాలలో చర్చిలో క్రైస్తవులు పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండలంలోని బొమ్మనహాల్, శ్రీధర్ గట్ట, గోవిందవాడ, దర్గా హొన్నూర్, ఉద్దేహాల్ తదితర గ్రామాల్లోని ఏసుక్రీస్తు బోధనాలను వినిపించారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ త్యాగం మానవత విలువలు మనందరి జీవితాలకు మార్గదర్శంగా నిలవాలని కోరుకున్నారు. చర్చలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకం



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు స్ఫూర్తిదాయకమని, మానవాళికి శాంతి, సామరస్యం, సోదర భావం సందేశాలను క్రీస్తు ఇచ్చారని, వాటిని మన జీవితాల్లో అనుసరించాలని చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. మండలంలోని చాబాల క్రిస్టియన్ బ్రదర్ అసెంబ్లీ చర్చిలో సర్పంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వ హించగా ముఖ్య అతిథులుగా ధర్మపురి సర్పంచ్ సోమశేఖర్ రెడ్డి, ధర్మపురి మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మహానంది రెడ్డి, లక్ష్మీ రెడ్డి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. సర్పంచ్ మాట్లాడుతూ యేసు క్రీస్తు కరుణ, దయ, ప్రేమ అనే మార్గాల్లో నడవాలని, ఏసుక్రీస్తు మానవాళికి ప్రేమ సందేశం అందిం చారని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు మార్గంలో నడవాలని సూచించారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు నాగరాజు, ఫిలోమిన్, సంఘ పెద్దలు పెన్నయ్య, మహిపతి, నారాయణ, సాకే కర్రెప్ప, ఓబులేసు, సాక్షి లక్ష్మీదేవి, బండారు లక్ష్మీదేవి, సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విబి - జి రామ్ జి కొత్త ఉపాధి చట్టం గ్రామ సభలు వాయిదా ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉపాధి కొత్త చట్టంపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించేందుకు నేటి నుంచి జరగాల్సిన గ్రామసభలు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అజీవికా మిషన్ పట్ల గ్రామస్థాయిలో అవగాహన కల్పించేందుకు నేటి నుంచి (డిసెంబర్ 26) జరగాల్సిన గ్రామసభలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామసభలు వాయిదా వేస్తున్నట్లు, తదుపరి గ్రామ సభల వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఎంపీడీవో రవి ప్రసాద్ చెప్పారు.

## పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు లోకానికి వచ్చిన రోజే క్రిస్మస్ పాస్టర్ విక్టర్ కుమార్



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని శ్రీనివాస్ రావ్ కాలనీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్ విక్టర్ కుమార్ మాట్లాడుతూ... పాపులను రక్షించుటకు ఏసుక్రీస్తు లోకానికి వచ్చిన రోజే క్రిస్మస్ యొక్క అర్థమని తెలిపారు. ఏసుక్రీస్తు లోకానికి శాంతి, సమభావము, మనుషులకు రక్షణ తెచ్చాడని తెలిపారు. క్రీస్తు బిడ్డలు ఒకరి ఒకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు, ఈ కార్యక్రమంలో పాస్టర్ విక్టర్ కుమార్, శాంతి, కుంటన్న, మారుతి, ఏటీఎం రాజు,బ్యాంక్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన సీఐ

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు చేపడుతాం

**అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వండి - రూరల్ సీఐ గణేష్**





కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : రూరల్ పరిధిలోని గోళ్ళ గ్రామంలో కార్డెన్ సర్చ్ ను రూరల్ సీఐ గణేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ గణేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవిబాబు ఆధ్వర్యంలో రూరల్ పరిధిలోని గోళ్ళ గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించామన్నారు. గతంలో పాత నేరస్తుల ఇండ్లను, రౌడీ షీటర్లను, అనుమానస్పద వ్యక్తుల నివాసం ఉండే ప్రదేశాలను తనిఖీ చేశామన్నారు. రూరల్ పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని, ప్రయాణించేటప్పుడు ఫోన్లో మాట్లాడకూడదని, మైనర్ బాలులకు వాహనాలు ఇవ్వకూడదని, గ్రామ ప్రజలకు పలు సూచనలు సీఐ చేశారు. గ్రామాలలో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, కక్షలకు దూరంగా ఉండి ప్రశాంత వాతావరణంలో మెలగాలని ప్రజలకు సీఐ గణేష్ విజ్ఞప్తి చేశారు. అక్రమ ఇసుక, మట్టి, మద్యం తరలించిన వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తులను గోప్యంగా ఉంచుతామని సీఐ గణేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ..

▸▸ మొదటి పేజీ తరువాయి

గత వైసీపీ ప్రభుత్వంలో పేదవారిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గత పేదవారి ఆరోగ్యాన్ని, ఆపదలో ఉన్న పేదవారిని గత వైసిపి ప్రభుత్వంలో గాలికొదిలేశారని,. కేవలం వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టి జేబుల్లో కోట్లు నింపుకోవడం, తాడేపల్లి ప్యాలెస్ కు కమీషన్లను పంపించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు.. అది ఇచ్చాం, ఇది ఇచ్చాం అని చెప్పడమే తప్ప....వైసీపీ పాలనలో పేదవారికి జరిగిన మేలు ఏమీ లేదన్నారు. పప్పు బెల్లాలు పంచి...విపరీతమైన ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టిన వైసీపీకి 2024 ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పారన్నారు.. కూటమి ప్రభుత్వం పేదవారిని ఆదుకోవడంతో పాటు అభివృద్ధి – సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెదేపా సత్యసాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, మంత్రి నారా లోకేష్ కు అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్లూరులో ఘనంగా వాజ్ పేయ్ జయంతి వేడుకలు



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండల కేంద్రంలో బీజేపీ పార్టీ వ్యవస్థాపకుడు అటల్ బిహారీ వాజ్ పేయ్ 101జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బిజెపి మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన మూడు సార్లు ప్రధానిగా,9 దఫాలు లోక్ సభ సభ్యునిగా,రెండు సార్లు రాజ్య సభ కు ఎన్నిక కావడం జరిగిందని వారు తెలియజేశారు.మాజీ ప్రధాని వాజ్ పేయ్ తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో భారత దేశానికి గొప్ప సేవ చేసి ,దేశ నాయకుడిగా గుర్తింపు పొందారని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, నాయకులు వెంకటయ్య, వెంకటరమణయ్య రామచంద్ర రెడ్డి, గోపాల ఆచారి, చంద్రమోహన్, సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు

నార్పల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఎరుపలేము ప్రార్థన మందిరం కృపాకర్ ప్రార్థన మందిరం శాలెం ప్రార్థన మందిరం జీవనది బైబిల్ మిషన్ ప్రార్థనా మందిరం బేరాక్ ప్రార్థన మందిరం గల చర్చిలందు పాస్టర్స్ పాల్ దేవిడ్ సదానందం మహారాజ్ జాన్ ఆకుల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రేమ కరుణ త్యాగంతో సమస్త మానవాళి జీవితాల్లో ఆనందం ఆశలు వెలుగులు నింపిన ఏసుక్రీస్తు ప్రతి ఒక్కరికి ఆదర్శమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు క్రైస్తవులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం





అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : నగరంలోని ముస్లిమ్స్ స్మశాన వాటిక సమీపంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత కొన్ని రోజుల నుంచి విద్యుత్ పోల్ లను అక్కడే పడేశారు. వారి నిర్లక్ష్యం కారణంగా వేలు విలువచేసే వాటిని ఇలా పడవేయడం పై సర్వత్ర విమర్శలు ఎత్తుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం అనువణువునా కనిపిస్తోందని వారు పట్టించుకోకుండా వ్యవహరించడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## గుత్తి నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన అమీర్ ఖాన్



గుత్తి, మేజర్ న్యూస్ : గుత్తి సర్కిల్ స్టేషన్లో నూతన ఎస్సైగా అమీర్ ఖాన్ గురువారం బాధ్యతలు చేపట్టాడు. విడపనకల్లు మండలంలో ఎస్ఐగా ట్రైనింగ్ పూర్తిచేసుకుని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గుత్తి స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఏదైనా సమస్యలుంటే ఘర్షణలు పడకుండా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గుత్తి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వన్నెదొడ్డి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లికార్జున రైతు తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామానికి చెందిన రైతు మల్లికార్జున పొలంలో పని ముగించుకుని ఎద్దుల బండి పై గ్రామానికి వెళుతుండగా అనంతపురం వైపు వెళ్తున్న కారు వెనుక భాగం నుంచి ఢీకొనడంతో రైతు గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.

## నూతన ఎస్సైగా సుమన్ బాధ్యతలు స్వీకరణ

శెట్టూరు, మేజర్ న్యూస్ : నూతన ఎస్సైగా సుమన్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలనే శిక్షణ పూర్తి చేసుకున్న సుమన్ శెట్టూరు ఎస్సైగా నూతన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని కర్ణాటక మద్యం, పేకాట సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి వహిస్తామని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి సారిస్తామని ఎస్సై తెలిపారు. నిష్పక్షపాతంగా గ్రామాల శాంతి భద్రతలను కాపాడుతానని వారు తెలిపారు. అనంతరం నూతన ఎస్సైకి సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## రుద్రంపేట పంచాయతీలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



అనంతపురం మేజర్ న్యూస్ : ఈరోజు రుద్రం పేట పంచాయతీ పరిధిలో మార్నింగ్ స్టార్ గాస్ప ల్ ప్రేయర్ ఫెలోషిప్ చర్చి నందు కిస్మస్ వేడుక లు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక రుద్రంపేట వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ పాల్గొన్నారు. ఎంపీటీసీ మహబూబ్ చర్చి నందు కేక్ కట్ చేసి క్రిస్మస్ పండు గ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు.పాస్టర్. కె. ఐజయ్య షా రా ఎంపీటీ సీ కి సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి పంచాయ తీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్. సాదిక్ వలి, నాగమ ణి , షేక్‌బార్ఆరిఫా, సిమ్మి, రెవరెండ్, విజయ్‌కుమార్‌కురతాల,జాన్ మనోహ ర్, మద్దన్న, రవి, నరేందర్ వర్మ,, సుమిత్ర పాల్, శి శిరోమణి, పాల్గొన్నారు.

## చిన్న ముష్టూర్ లో పోలీసుల సోదాలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : గ్రామంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఉరవకొండ ఎస్సై జనార్దన్ నాయుడు హెచ్చరించారు. గురువారం మండలంలోని చిన్న ముష్టూర్ గ్రామంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమానిత ప్రాంతాలు, ఇళ్లలో సోదాలు జరిపారు. గ్రామస్తులను సమావేశపరిచి శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై వారికి అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామంలో సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మాదకద్రవ్యాలు,, నాటు సారా లాంటి అసాంఘిక కార్యకలా పాల జోలికి వెళితే ఎలాంటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమలులోకి వచ్చిన కొత్త రైలుచార్జీలు..!

**రైల్వే జోన్ ల ప్రిన్సిపల్ సిసిఎం లకు ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు..**

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** కేంద్ర రైల్వేమంత్రిత్వశాఖ కొత్తగా పెంచిన రైలుచార్జీలు గురువారం అర్ధరాత్రి నుంచి అమలులోకి వచ్చాయి. కొత్తగా పెంచిన రైలుచార్జీలు ఈనెల 26 నుండి అమలులోకి తీసుకోరానున్నట్లు రైల్వేశాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈమేరకు రైల్వేబోర్డు పాసింజర్ మార్కెటింగ్ కో-ఆర్డినేషన్ డైరెక్టర్ గురువారం ఆదేశాలు జారీచేశారు. సబర్బన్ సింగల్ ప్రయాణానికి, సీజన్ టిక్కెట్లు( సబర్బన్/నాన్ సబర్బన్)పాత చార్జీలలో ఎలాంటి మార్పులు లేవు. ఆర్డినరీ సెకండ్ క్లాస్ లో 215 కిలోమీటర్ల దూరం వరకు ఎలాంటిమార్పులేదు. 216 కిమీల నుంచి 750 కిలోమీటర్ల వరకు ఐదు రూపాయల చొప్పున, 751 కిమీల నుంచి 1,250 కిలోమీటర్ల వరకు పది రూపాయల చొప్పున, 1,251 కిమీల నుంచి 1,750 కిలోమీటర్ల వరకు 15 రూపాయల చొప్పున, 1,751 కిమీల నుంచి 2,250 కిలోమీటర్ల వరకు 20 రూపాయల చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్ లో ఒక పైసా చొప్పున, ఆర్డినరీ మొదటి తరగతిలో ఒక పైసా చొప్పున, నాన్ ఏసీ తరగతుల్లో...మెయిల్/ఎక్స్ ప్రెస్ సెకండ్ క్లాస్ లో రెండు పైసల చొప్పున, స్లీపర్ క్లాస్ లో రెండు పైసల చొప్పున,మొదటి తరగతిలో రెండు పైసల చొప్పున పెంచారు. అలాగే ఏసీ తరగతుల్లో, ఏసీ ఛైర్ కార్, ఏసీ త్రీ టైర్/3ఇ, ఏసీ 2 టైర్, ఏ సి ఫస్ట్ క్లాస్ తరగతులకు సంబంధించి ఒక్కొక్క తరగతికి రెండేసి పైసల చొప్పున పెంచారు. వీటితోపాటు తేజాస్ రాజధాని, రాజధాని, శతాబ్ది, దురంతో, వందేభారత్,హంసఫర్,అమృత్ భారత్, తేజాస్ మహామన,గతిమాన్,అంత్యోదయ,గరీబ్ రధ్,జనశతాబ్ది, యువఎక్స్ ప్రెస్, నమోభారత్, రాపిడ్ రైల్ వంటి రైలుసర్వీసులకు సంబందించి పెంచిన కొత్త చార్జీల పెంపుదలకు సంబంధించిన టారిఫ్ లను త్వరలో విడుదల చేయనున్నట్లు రైల్వేబోర్డు తన ఆదేశాల్లో పేర్కొంది.



రెమా చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని కళాకారుల కాలనీలో ఉన్న రెమా చర్చిలో క్రిస్మస్ వేడుకలు పాస్టర్ మనసే ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు మానవునిగా జన్మించి.. శాంతి, ప్రేమ, సత్యంను మార్గాలను ప్రపంచానికి తెలియజేశారన్నారు. ఏసు చూపించిన మార్గాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని, అప్పుడే సమాజం మార్పు సాధ్యమని తెలిపారు.

# సమస్యలతో షాక్ తగులుతున్నా కదలరా?



**ఈ విషయాలపై ఏఈలను వివరణ కోరగా.. ప్రజల నుంచి సమస్యలు వచ్చిన వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, సమస్యలపై ఫోన్ వచ్చినప్పుడు వాటిని తెలుసుకొని స్పందిస్తున్నట్లు తెలిపారు.**

(మొదటి పేజీ తరువాయి)

**సమస్యలు దండిగా.. స్పందన కొద్దిగా :**

గుంతకల్లు పట్టణంలో డి 1, డి 2, రూరల్ కి సంబంధించి ముగ్గురు ఏఈలు ఉన్నారు. వారి కింద జూనియర్ లైన్ మాన్, అసిస్టెంట్ లైన్ మాన్, తదితర సిబ్బంది కలిసి దాదాపు 60 మంది ఉన్నారు. అయితే ఇందులో డి 2 ఏఈపై అనేకసార్లు ఫిర్యాదులు వచ్చాయి. కాలనీ సమస్యలపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, చిన్న స్థాయి సిబ్బందిని వేధిస్తున్నాడని అనేక ఫిర్యాదులు వచ్చాయి. అంతేకాకుండా గత కొన్ని రోజుల కిందట కొంతమంది నాయకులు కూడా నేరుగా కార్యాలయానికి వెళ్లి సంబంధిత ఏడికి ఇతనిపై ఫిర్యాదు కూడా చేశారు. దాంతోపాటుగా సమస్యలు తీర్చడం లేదంటూ ప్రజాసంఘాల నాయకులు కూడా కార్యాలయం ముందు ధర్నాలు చేశారు. అయినా ఆ ఏఈ పై చర్యలు శూన్యం. అదేవిధంగా డి 1 ఏఈ పై కూడా అనేక ఫిర్యాదులు వచ్చాయి. గత కొన్ని రోజుల కిందట మార్కెట్ దగ్గర చౌడేశ్వరి అమ్మవారి గుడి పక్కన ఉన్నటువంటి ఒక మహిళ ఈ ఏఈ కోసం వచ్చింది ఏమిటని అడగగా తను ఇల్లు కట్టుకోవాలని తన స్థలం ముందర విద్యుత్ స్తంభం పెట్టారని దానిని తొలగించాలని అనేకసార్లు తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఏ ఈ కోసం వస్తే అందుబాటులో లేరని చెప్పింది. మధ్యాహ్నం 1 గంట తర్వాత ఈ ఏఈ అందుబాటులో ఉండడం లేదని అనేక ఆరోపణలు వస్తున్నాయి. ప్రజలు ఫోన్ చేసినా ఆ ఫోన్ పనిచేయడం లేదంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగానే రూరల్ కు చెందిన ఏఈ కూడా ప్రవర్తిస్తున్నారు. మండలంలోని కసాపురం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయానికి అనుకొని ఉన్న ఆర్యవైశ్య సత్రం ఎదురుగా ప్రమాదకరంగా ఒక విద్యుత్ నియంత్రిగా ఉంది. దానికి మార్చాలని అనేకమార్లు తెలిపిన పట్టించుకోవడం లేదు. అదేవిధంగా రైతులు విద్యుత్ నియంత్రికల కోసం అనేకమార్లు తిరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. నియంత్రికల కోసం ఆన్లైన్లో దరఖాస్తులు చేసి నెలలు గడుస్తున్న నియంత్రికలు ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించన సాయి కుమార్



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా కే. సాయికుమార్ బాధ్యతలు స్వీకరించారు. రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు పిఎస్ నుండి ఇటీవలనే శిక్షణ పూర్తి చేసుకొని గురువారం ఎస్సైగా కే సాయికుమార్ నూతన బాధ్యతలు స్వీకరణ అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని కర్ణాటక మద్యం, పేకాట సమస్యాత్మకగ్రామాలపై ప్రత్యేక దృష్టి వహిస్తామని ,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు క పై దృష్టి సారిస్తామని ఎస్సై తెలిపారు. నిష్పక్షపాతంగా గ్రామాల శాంతి భద్రతలను కాపాడుతానని వారు తెలిపారు అనంతరం నూతన ఎస్సైకి సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేశారు.

## దుర్గం యువకుడికి వాల్‌మార్ట్‌లో రూ.44 లక్షల ప్యాకేజీ



**రాయదుర్గం, మేజర్ నూస్:** అనంతపురం జిల్లా, రాయదుర్గం నియోజకవర్గం, రాయదుర్గం మండలం కెంచానపల్లి గ్రామం లో నివాసం ఉన్న సామాన్య రైతు కుటుంబానికి చెందిన గాజుల లక్ష్మీపతి, గాజుల ఉమాదేవి ల కుమారుడు గాజుల మురళీకృష్ణ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థ (అమెరికా) వాల్ మార్ట్ లో ఉద్యోగం సాధించి నియోజకవర్గంతో పాటు జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. రూ.44 లక్షల వార్షిక ప్యాకేజీతో నియామకం పొందినట్లు మురళీ కృష్ణ వెల్లడించారు. సంవత్సరం తరువాత అమెరికాలో ఉద్యోగం చేసేలా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. గతంలో విప్రో, ఎల్టీ ఐ మైండ్ ట్రీ వంటి ప్రముఖ సంస్థల్లో పనిచేసినట్లు చెప్పారు. తాను గడించిన అనుభవంతో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచుకుని వాల్ మార్ట్ సంస్థలో ఉద్యోగాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. నైపుణ్యంతో ఆయన వాల్ మార్ట్ లో ఉద్యోగం సాధించడం పట్ల ఆయన కుటుంబసభ్యులు, స్నేహితులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# 'గుంతకల్లు మీదుగా ధర్మవరంకు మరో రైలు

**-నర్సాపూర్-గుంటూరు-డోన్ రైలు ధర్మవరం వరకు పొడిగింపు.."**

**-రైల్వేబోర్డు గ్రీన్ సిగ్నల్..**





**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రస్తుతం రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే నర్సాపూర్–గుంటూరు–డోన్ మధ్య తిరుగుతున్న ఎక్స్ ప్రెస్ రైలుసర్వీసులను గుంతకల్లు, అనంతపురం మీదుగా ధర్మవరం వరకు పొడిగించేందుకు రైల్వేబోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే ఈరైళ్ళ రాకపోకలకు సంబంధించిన వివరాలను వెల్లడించింది.

నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్ళే నంబర్ 17282 ఎక్స్ ప్రెస్ ప్రతిరోజూ ఉదయం 06:15 గంటలకు నర్సాపూర్ నుంచి బయలుదేరి విజయవాడ 10:00/10, క్రిష్ణ కెనాల్ 10:53/55, గుంటూరు మధ్యాహ్నం 12:00/10, నంద్యాల సాయంత్రం 06:00/05, డోన్ 07:50/55, గుంతకల్లు రాత్రి 10:05/15, గుత్తి 10:53/55, అనంతపురం 11:38/40, ధర్మవరంకు అర్ధరాత్రి 12:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగుప్రయాణంలో ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్ళే నంబర్ 17281 ఎక్స్ ప్రెస్ ధర్మవరం నుంచి ప్రతిరోజూ తెల్లవారుజామున 04:30 గంటలకు బయలుదేరి, అనంతపురం 04:53/55, గుత్తి 05:53/55, గుంతకల్లు ఉదయం 06:25/35, డోన్ 08:10/15, నంద్యాల 10:30/35, గుంటూరు సాయంత్రం 04:15/25, క్రిష్ణ కెనాల్ 05:40/42, విజయవాడ 05:50/55, నర్సాపూర్ కు రాత్రి 08:30 గంటలకు చేరుకుంటుంది. ఈరైలు సర్వీసులు త్వరలో పట్టాలకెక్కనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## దేవమ్మ దేవర జాతర మహోత్సవానికి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరిని ఆహ్వానించిన ధర్మతేజ



**కంబదూరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో వచ్చే నెల 07.01.2026 జరిగే గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దేవమ్మ దేవర జాతర మహోత్సవానికి రావాలని కంబదూరు మండలం ఒంటారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరిని దేవినేని ధర్మతేజ ఆహ్వానించారు. అలాగే మండలంలోని టిడిపి నాయకులు లింగా, సురేంద్ర దంపతులను, మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు, మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, ఇతర నాయకులను కలసి టీడీపీ నాయకులను దేవినేని ధర్మతేజ ఆహ్వానించారు.

## నూతనంగా ఎంపికైన అధికార ప్రతినిధికి ఘనంగా సన్మానం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఎంపికైన హెచ్ ఆనంద్ ను గురువారం సాయంత్రం టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీలో చురుకుగా పాల్గొన్నందుకు తెలుగుదేశం పార్టీ గుర్తించి ఈయనకు అధికార ప్రతినిధిగా ఎంపిక చేశారన్నారు. ఎంపికైన ఆనందును పూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా హొన్నూర్ మాజీ సర్పంచ్ వై కేసన్న, కుమ్మరి, వన్నూరా, కెసిఆర్, వి యల్ రామాంజనేయులు, నాగరాజు, ముక్కన్న, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కురుబ కులానికి టిడిపి జిల్లా అధ్యక్ష పదవుల్లో తీవ్ర అన్యాయం..



**కురుబ యువత రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లే మంజునాథ్**

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలో కురుబలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కురబ యువత రాష్ట్ర అధ్యక్షుడు బిళ్లే మంజునాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల జాబితాను గమనిస్తే, రాష్ట్రంలో దాదాపు 30 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుబ సామాజిక వర్గానికి దక్కిన ప్రాధాన్యత శూన్యం అన్నారు. అలాగే అనంతపురం పార్లమెంట్ లో గమనిస్తే అనంతపురం మార్కెట్ యార్డులో గొర్రెలు మేకలు పొట్టేలు వ్యాపారం కీలకం అనేది జిల్లా ప్రజలకు తెలిసిన విషయమే అయినప్పటికీ, కనిసం మార్కెట్ యార్డు చైర్మన్ కానీ డైరెక్టర్ పదవుల్లో కానీ ఒక్క కురుబ కులస్థుడికి కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు. గొర్రెలు మేకలు ఫెడరేషన్ చైర్మన్ కురుబలకు కేటాయించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ధర్నాలు చెపడతామన్నారు. 2014 లో కూడా తెలుగుదేశం పార్టీ మా కుల వృత్తి గోరెలు మేకలు పెంచి పోషించడం అనేది తెలిసి మా కులానికి అన్యాయం చేసి కురుబలకి ఇవ్వకుండా యాదవులకు కేటాయించిన విషయం అందరికి తెలిసిందే. ఇప్పటికైన మా కులానికి ఫెడరేషన్ కేటాయించాలని డిమాండ్ చేశారు. వైస్సార్సీపీ , బీజేపీ పార్టీలు కనీసం ఒక్కో అధ్యక్ష పదవిని కేటాయించి కురుబ సామాజిక వర్గాన్ని గౌరవిం చాయి. కానీ మన వారు కొందరు నమ్ముకున్న టిడిపి పార్టీలో ఈ విస్మరణ ఎందుకని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న కులస్థులరా మౌనం వీడి ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి లేదా మనం కార్యకర్తలుగానే మిగిపోతా మని బిళ్లే మంజునాథ్ అన్నారు.

## అటల్ - మోడీ సుపరిపాలన బహిరంగ సభకు : దగ్గుపాటి సౌభాగ్య



**ఉరవకొండ,మేజర్ న్యూస్:** సుపరిపాలన దివస్ సందర్భంగా అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా అమరావతిలో తలపెట్టిన బహిరంగ సభకు హాజరైనట్లు అనంతపురం జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య మాట్లాడుతూ రాజధాని అమరావతిలో అటల్ స్మృతి వనంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి విగ్రహావిష్కరణ, భారీ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నిషితా రాజ్, మిగతా బిజెపి మహిళ నాయకురాళ్లతో కలిసి పాల్గొన్నట్లు తెలిపారు. వాజ్పేయి ఆశయాలకు అనుగుణంగా మోడీ అద్భుతమైన పాలన సాగిస్తున్నారని గుర్తు చేశారు. డిసెంబర్ 11న ప్రారంభించిన అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర రెండు దశల్లో విజయవంతంగా కొనసాగినట్లు సంతృప్తి వ్యక్తం చేశారు. యాత్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ పూర్తి సహకారం అందించినట్లు కొనియాడారు. రాష్ట్ర మంత్రులు,తెదేపా, జనసేన, భాజపా నాయకులు యాత్రలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారని, వారికి భాజపా తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. అటల్ - మోడీ సుపరిపాలన ముగింపు యాత్ర, మాజీ ప్రధాని వాజ్పేయి విగ్రహోష్కరణకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున హాజరైన బిజెపి మహిళా ప్రతినిధులకు, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు.

## అశోక్ నగర్ ఈసీఐ చర్చిలో మిన్నంటిన క్రిస్మస్ సంబరాలు



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** అనంతపురం (అశోక్ నగర్) స్థానిక అశోక్ నగర్‌లోని ఈసీఐ చర్చి నందు క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి ఆవరణను విద్యుత్ దీపాలతో మరియు క్రిస్మస్ ట్రీలతో సుందరంగా అలంకరించారు. చర్చ్ నిర్వాహకులు మరియు ముఖ్య అతిథులు కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాస్టర్ గారి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. లోకకళ్యాణం కోసం మరియు శాంతి సౌభాగ్యాల కోసం ఈ సందర్భంగా ప్రార్థించారు. ఈ వేడుకల్లో చర్చి కమిటీ సభ్యులు, వార్డు ప్రముఖులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ కుటుంబాలు పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.

## పదవులు పొందిన మైనార్టీ నాయకులకు శుభాకాంక్షలు..



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్:** రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కె.యం. షకీల్ షఫీ సూచనల మేరకు అనంతపురం అర్బన్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నియమితులైన మాజీ ఎంపీ (రాజ్యసభ సభ్యులు) సైపుల్ల మనవడు, దివంగత తెలుగుదేశం పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జకీఉల్లా తనయుడు కె.యం. అర్షదుల్లా కి మైనార్టీ నాయకులు ఇషాక్ అడ్వకేట్, కట్టుబడి బాబాజీ, షేక్ నూర్ బాబా, షేక్ షాకీర్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మైనారిటీ లకు పెద్దపీట వేసినందుకు అనంతపుర్ అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్రిస్మస్ సందర్భంగా రైల్వేకాలనీలలోని చర్చిలలో ప్రార్థనలు నిర్వహిస్తున్న పాస్టర్లు...



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రేమ,సేవ,కరుణ, త్యాగం, దయ, క్షమాగుణం వంటి అత్యుత్తమ జీవన ప్రమాణాలను సర్వమానవళికి ఏసుక్రీస్తు ఉపదేశించారని పాస్టర్లు ఉద్బోధించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కుని గురువారం స్థానిక రైల్వేకాలనీలలోని ఆర్ సి ఎం, సి ఎస్ ఐ, ఎస్ పి జి లతోపాటు రైల్వే కాలనీల పరిసరాల్లోని చర్చిలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ లను కట్ చేసి, ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా కులమతాలకు అతీతంగా హిందూ,ముస్లింలు క్రైస్తవులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.





# చింతకు లేదు నిశ్చింత!

### మట్టితవ్వకాలతో వేర్లు తుళ్లింత

### దేవాదాయ అధికారుల్లో నిర్లిప్తత

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలం పూలకుంట గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 10 లో ఉన్న 27.55 ఎకరాల పోతప్పస్వామి దేవాలయ మాన్యంలో 2006లో హరియాలి 1 పథకం కింద "చింతతో నిశ్చింత" అంటూ సుమారు 1600 చింత చెట్లతో పాటు కానుగ, మామిడి చెట్లను నాటారు. అందులో దాదాపు వెయ్యికిపైగా చింతచెట్లు కాపుకు వచ్చాయి. అయితే ఇదే చింత తోపులో ఇష్టానుసారంగా కొంతమంది అక్రమార్కులు మట్టి తవ్వకాలు జరిపి మట్టిని అమ్ముకుంటుండంతో చింత చెట్ల తో పాటు అధికారులకు కూడా నిశ్చింత లేకుండా పోయింది. అధికారుల నిర్లిప్తత వల్ల రాత్రింబవళ్లు జేసీబీలతో మట్టి తవ్వకాలు చేస్తుండడంతో చెట్ల వేర్లు బయట పడ్డాయి. సుమారు 20 ఏళ్లుగా పెంచిన చెట్లను కొంతమంది స్వార్థపరులు నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారు. ఇష్టారాజ్యంగా చెట్ల మధ్యలో మట్టిని తవ్వుతుండడతో చెట్ల వేర్లు తెగిపోయి, చెట్లు ఎండిపోయే ప్రమాదం నెలకొంది. ఎడారి నివారణలో చేపట్టిన హరియాలి పథకాన్ని కొంతమంది చెరిపేయాలి అని చూస్తున్నారు . కావున దేవాదాయ శాఖ అధికారులు చింతవనంలోకి అక్రమార్కులు ప్రవేశించకుండా చింతచెట్లను పరిరక్షించాలని ప్రకృతి ప్రేమికులు, రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# ఉద్దేహాళ్‌లో ఓ టీడీపీ నాయకుడి భూ దందా..

▸▸ మొదటి పేజీ తరువాయి

అందులో సుమారు 600 మీటర్ల మేర భూమి రోడ్డు పక్కనే పొడవునా ఉండడంతో కోట్లు విలువ చేస్తోంది. ఈ భూమి సమీపంలోనే కణేకల్లు మండల కేంద్రానికి చెందిన టీడీపీ మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ గా ఉన్న ఫకృద్దీన్ సినిమా థియేటర్ నిర్మించాడు. ఈ థియేటర్ ముందు భాగంలో ఉన్న 60 సెంట్ల మాగాణి భూమిని ఆక్రమించుకుంటే షాపింగ్ మాల్స్ కట్టవచ్చని భావించాడు. అనుకున్నదే తడవుగా గత టీడీపీ ప్రభుత్వంలోనే టీడీపీ ముఖ్య నాయకులతో కలిసి భూ ఆక్రమణకు కుట్ర పన్నాడు. అయితే అప్పటి గ్రామ సర్పంచ్ మారుతి ప్రసాద్ అడ్డుకోవడంతో అతని ఆటలు సాగలేదు. తిరిగి 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ భూమిని ఎలాగైనా స్వాధీనం చేసుకోవడానికి తిరిగి ప్రయత్నాలు మొదలు పెట్టాడు. వేరే మండలం నుండి వచ్చి మాగ్రామానికి చెందిన వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ భూమిని ఆక్రమించుకుంటున్న విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు కన్నెర్ర జేశారు. ఈ విషయాన్ని ముఖ్య నాయకుడి దగ్గరకు తీసుకెళ్లారు. అది మీ ఆస్తి కాదు కదా? ప్రభుత్వ భూమి చేసుకుంటే మీకేంటి నష్టం ? అని ఆక్రమణదారులకు వత్తాసు పలకడంతో వారు భాధతో వెనుదిరిగినట్లు సమాచారం. ఇదే అదునుగా కణేకల్లుకు చెందిన టీడీపీ నాయకుడు ఉద్దేహాళ్ లో తన సినిమా థియేటర్ పక్కనే ఉన్న 60 సెంట్ల దేవాలయ భూమి ఆక్రమణకు తెరలేపారు. ఆలస్యం చేయకుండా రేకుల షెడ్డులతో షాపింగ్ రూముల నిర్మాణం చేపట్టాడు. ఈ ఆక్రమణకు రెవెన్యూ అధికారులు కూడా వత్తాసు పలికి, ఫకృద్దీన్ బినామీ పేర్లతో పట్టాలు ఇచ్చి తమ వంతు ప్రోత్సాహం అందించినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.



కబ్జాకోరల్లో చిక్కుకున్న గన్ ఆకారంలో ఉన్న ప్రభుత్వ భూమి

**ఆక్రమ కట్టడాలను నిలుపుదల చేయిస్తాం**

ఉద్దేహాళ్ గ్రామం సర్వేనెంబర్ 227లో ఉన్న భూమి ఆక్రమణకు గురైనట్లు నాదృష్టికి వచ్చింది. వాస్తవాలు పరిశీలించి, అక్రమ కట్టడాలను నిలుపుదల చేయిస్తాం. ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తాం.

**- మునివేలు,**
**తహసీల్దార్, బొమ్మనహాళ్**



### రూ.కోట్లు కొల్లగొట్టేందుకు కుట్ర

ఉద్దేహాళ్ గ్రామ పంచాయితీలో బళ్లారి రహదారి పక్కన ఉన్న భూమి విలువ కోట్లలో ధర పలుకుతోంది. ప్రస్తుతం 1 సెంటు భూమి విలువ 5 లక్షలు పైగా ధర పలుతుకోంది. ఈ ప్రకారం లెక్కిస్తే 60 సెంట్ల భూమి రూ.3 కోట్ల విలువ చేస్తుందని గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. ఈ భూమి ఆక్రమణ జరిగితే మిగిలిన భూమిని కూడా రెవెన్యూ అధికారుల ప్రమేయంతో ఆక్రమించుకోవాలని కుట్రలకు తేరలేపినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

**పీఓబీలోకి చేరిన భూమి :** ఉద్దేహాళ్ లో అన్యాక్రాంతమవుతున్న దేవాలయ భూములను రక్షించాలని 2018లో అప్పటి సర్పంచ్ మారుతి ప్రసాద్ కోరగా జాయింట్ కలెక్టర్ ఈ భూమిని పీఓబీ( ప్రొహిబిటివ్ ఆర్డర్ బుక్) లో చేర్చాలని ఆదేశాలు సైతం జారీ చేశారు. అయితే ఆ ఆదేశాలను సైతం అప్పటి తహసీల్దార్ శివయ్య బేఖాతరు చేసినట్లు సమాచారం. దీంతో మాజీ సర్పంచ్ మారుతి ప్రసాద్ ఈ భూమిని పరిరక్షించుకోవడానికి హైకోర్టులో కేసు ఫైల్ చేయించినట్లు సమాచారం. కోర్టులో ఉన్న అంశం కావున మాట్లాడడానికి ఆయన అంగీకరించలేదు.







## రేకులకుంట గ్రామానికి నూతన శోభ

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రేకులకుంట గ్రామం రోజురోజుకి నూతన శోభగా తయారు చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే జనవరి 12 ,13 తేదీలలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి దేవర మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అందరూ ఐకమత్యంగా కలిసి గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ, కాలువలు,విద్యుత్, పెద్దమ్మ తల్లి గ్రామ చావడిలకు సంబంధించి నిర్మాణ పనులు, రంగుల హరివిల్లు, వీధి దీపాలు, గ్రామంలో ఉన్నటువంటి దేవాలయాల ప్రహరీ గోడలకు సంబంధించి నిర్మాణ పనులు వేగవంతం చేశారు. దేవరకు వచ్చే వాహనాలకు సైతం పార్కింగ్ విశాలంగా ఉండేటట్లు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాజీ సర్పంచ్ సాకే నారాయణ స్వామి, సాకే రామకృష్ణ, ఆకుల నాగభూషణం, ముసలన్న,అక్కులప్ప,చెక్కా శీనా, వెంకటనారాయణ, రామాంజి పాల్గొన్నారు.





## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, మేజర్‌న్యూస్ :** క్రిస్మస్ పర్వదినం సందర్బంగా గురువారం కదిరి పట్టణంలోని సీఅండ్ఐజీ చర్చ్‌తో పాటు ఇతర చర్చ్‌లు, ప్రార్థనామందిరాల్లో క్రైస్తువులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందులో భాగంగా సీఅండ్ఐజీ చర్చ్‌లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులకు ఎమ్మెల్యే కందికుంట పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగానే క్రైస్తువులకు యేసుప్రభు సందేశంతో పాటు, కదిరి నియోజకవర్గంలో క్రిస్టియన్ సో దరులకు ఇచ్చిన హామీని అమలు చేశామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాస్టర్లు,సోదరీ,సోదరమణులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో వైసిపి మండల కన్వీనర్ డీకే బాబు



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని కుర్లి పంచాయతీ సిద్దుగురి పల్లి నందు సి అండ్ ఐ జి చర్చి నందు గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో తలుపుల వైసిపి మండల కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి(డీకే బాబు) పాల్గొని కి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మొదటగా ఆయనకు క్రైస్తవ సోదరులు, వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణు లతో కలిసి క్రిస్మస్ పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు చర్చి పాస్టర్లు డీకే బాబు కు పూలమాలలతో, శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా చింతకుంట కృష్ణారెడ్డి(డీకే బాబు) మాట్లాడుతూ క్రిస్టియ న్ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు ఆశీస్సుల తో సమస్త ప్రజానికం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, గౌరవ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి క్రీస్తు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్లీ శివారెడ్డి, ఆవుల వివేకానంద రెడ్డి, ఉత్తరెడ్డి, మౌలా, హిదాయతుల్లా, తులసి, సలీం,శ్యాంసుందర్, ఏలియా, లాజర్, సుందర్ రాజు, నారాయణ, అంజి, రవి, ప్రసాద్, అశోక్, చరణ్, శంకర్, గోవర్ధన్ , క్రైస్తవ సోదర సోదరీమణులు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు సిద్దుగూరిపల్లి యూత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖాద్రీశుడిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామిని గురువారం హైకోర్టు న్యాయమూర్తి కిరణ్మయి దర్శించుకున్నారు. హైకోర్టు న్యాయమూర్తి రాక సందర్భంగా ఆలయ అర్చకులతో పాటు, ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఆపై ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజల్లో హైకోర్టు న్యాయమూర్తి పాల్గొనడం జరిగింది. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆపై ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి హైకోర్టు న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమం లో కదిరి ఆర్డీవో వి వి ఎస్ శర్మ, పోలీసులు పాల్గొన్నారు.

## కుందుర్పి ఎస్ఐగా మహేష్



**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండల నూతన ఎస్ ఐ గా మహేష్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. బెలుగుప్ప మండలంలో ప్రొఫెషనల్ ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న మహేష్ కుందుర్పి సబ్ ఇన్స్పెక్టర్ గా పదవీబాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో జూదాలు అసంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా వాటిని అణిచివేస్తూ,తన పరిధిలోని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు.

### సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి

## ఘనంగా రథోత్సవం



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో రథోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి రథోత్సవం ప్రధానంగా సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా జరిగే వైభవమైన ఊరేగింపు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సర్పరూపంలో పూజింపబడే స్వామివారికి వేలాది మంది భక్తులు పాల్గొని, నాగదోష నివారణ కోసం, జ్ఞాన ప్రాప్తి కోసం జరుపుకునే ప్రత్యేక ఉత్సవం. ఈ రథోత్సవం సందర్భంగా శ్రీవల్లీ, దేవసేన సమేత స్వామివారి కళ్యాణం, విశేష పూజలు నిర్వహిస్తారు. రథాన్ని లాగుతూ స్వామి వారిని దర్శించుకొని, అంగరంగ వైభవంగా జరుపుకొనే పెద్ద పండుగని తెలియజేశారు. అనంతరం పోచనపల్లి నందు ఉన్న అన్నదాత సుభ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో ఆలయ దర్మకర్త మంజునాథ్, చంద్రశేఖర్, టిడిపి నాయకులు జెపికె రాము, ఎన్ బి కె రాజు, ఎం ఎస్ మని, మల్లాపల్లి వెంకటేష్ మరియు భక్తాదులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి రథోత్సవం

### కనులారా తిలకించిన భక్తాదులు



**ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి రథోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం స్వామి వారి సేవలో మాల ధరించిన అయ్యప్ప లు గురుస్వామితో కలిసి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, అదేవిధంగా తీరుకు శాస్త్రీయంగా అలంకరించి స్వాములు, భక్తులు మహిళలు తేరు మోకల ద్వారా లాగి ప్రారంభించారు. వడ్డీ వారి పల్లి వైఎస్ఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, పోలీస్ స్టేషన్ మీదుగా అయ్యప్ప స్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. మాల మాల ధరించిన అయ్యప్పలు స్వామి భజన కీర్తన లతో భక్తితో మమేకమై రథోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ సంకల్ప కులు గురుస్వామి పచ్చర్ల ఆంజనేయులు నాయుడు స్వామి వారి గురించి ప్రవచనాలు ఇస్తూ తేరు ముందుకు లాగడం భక్తాదులో తీర్థప్రసాదాలు పూజలు స్వీకరిస్తూ అయ్యప్ప స్వామిని కనులారా దర్శించుకున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్ 25న రథోత్సవం జరగడం ఈ ప్రాంత వాసు లు చేసుకున్న పుణ్య మని పలువురు పెద్దలు తమ సంతోషాన్ని పంచుకున్నారు. కోరిన కోరికలు తీర్చే అయ్యప్ప స్వామి మన గ్రామంలో ఉండడం మన గ్రామానికి శుభసూచి కమని పలువురు భక్తులు తమ ఆనం దాన్ని పంచుకున్నారు. అయ్యప్ప స్వామి కీర్తనలతో, కమనీయం గా రథోత్సవం తిరిగి తన గూటికి చేరింది. అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

### తప్పిపోయిన చిన్నారిని

## తండ్రి వద్దకు చేర్చిన పోలీసులు



**చిలమత్తూరు మేజర్ న్యూస్:-** ప్రతి సంవత్సరం చిలమత్తూరు మండలం చేనేపల్లిలో జరిగే షష్టి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. సుబ్రమణ్యస్వామి దర్శనంకోసం వేలసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు భక్తజనసందోహం మధ్య ఆదేపల్లికి గ్రామానికి చెందిన ఆదినారాయణ కుమార్తె వయసు 2 సం. జనంలో తప్పి పోయి 2 గంటలపాటు గుక్కపెట్టి ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో అటుఇటుతిరుగుతువుంది. ప్రజలు ఎవరు గమనించలేదు .అక్కడే బందోబస్తులో ఉన్న కానిస్టేబుల్ రమేష్ చిన్నారిని గమనించి దగ్గరకు చేర్చుకొని వివరాలు తెలుసుకునేందుకు చాలాప్రయత్నం చేశాడు చిన్నారి చెప్పకపోవడం తో మైక్లో ప్రకటించడానికి ప్రయత్నించగా మైకు సరిగా పనిచేయలేదు పోలీస్ మైకులో ప్రకటన చేసి చిన్నారిని తండ్రివద్దకు చేర్చారు. బారి జనసందోహం వున్న ప్రదేశాలకు వచ్చినపుడు పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాని తప్పిపోతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని %ఎఱ% జనార్ధన్ ప్రజలకు సూచించారు .ఇలాంటి ప్రదేశాలలో పోలీసులు జేబుదొంగల పైనే దృష్టి పెడతారు . తప్పిపోయి చిన్నారిని గుర్తించి తండ్రివద్దకు చేర్చిన పోలీసులను ప్రజలు అభినందించారు. చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు కృత్ఞతలు తెలిపారు.

### నోబుల్ టీచర్స్ అసోసియేషన్

## జిల్లా అధ్యక్షుడిగా శివశంకర్



**తనకల్లు, మేజర్ న్యూస్ :** నోబుల్ టీచర్స్ అసోసియేషన్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడిగా శివ శంకర్ నియామకంపై జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆయన అంకిత భావంతో పని చేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివ శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయ సంక్షేమమే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, సంఘం బలోపేతం తో పాటు ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడతామన్నారు. ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని ఉపాధ్యాయ సమస్యలు దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మధ్యంతర భృతి కనీసం 30 శాతం అమలు చేయాలని, పదవీ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, హై స్కూల్ ప్లస్ అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్లు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పద్ధతి పెన్షన్ అమలు చేయాలని కోరారు. ఈ నియామకంతో జిల్లా వ్యాప్తంగా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ మరింత బలోపేతం అవుతుందని ఉపాధ్యాయ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### ప్రభుత్వ భూమిపై

## కబ్జాదారుల కన్ను

- అక్రమార్కులకు వరంగా ఎన్. పి కుంట
- రెవెన్యూ అధికారులు స్పందించి చర్యలు
-తీసుకోవాలంటున్న మండల ప్రజలు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రభుత్వ భూమిపై కన్నేసిన ఆక్రమణదారులు ఆక్రమించుకొని అమాయకపు ప్రజలకు అమ్ముకొని లక్షల్లో సొమ్ము చేసుకుంటు న్నారన్న ఆరోపణలు లేకపోలేదు. భూముల ధరలకు రెక్కలు రావడంతో ఇవి అక్రమార్కులకు వరంగా మారింది. ఇప్పటికే ముగ్గురుకి అమ్మకాలు జరిగాయి. పక్కన సర్వే నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేశారని, ఇందులో ఒక్కరు పునాది వేసుకుని పనులు ప్రారంభించారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు పరిశీలించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి భవిష్యత్ లో నిరుపేదలకు ఇంటిపట్టాలు, ప్రభుత్వ భవనాలకు స్థలాలు ఉండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. **తహసీల్దార్ దేవేంద్ర నాయక్ వివరణ..** రికార్డులు పరిశీలించి, అక్రమ పట్టాలు పొంది ఉంటే రద్దు చేస్తామని విక్రయాలు జరపకూడదని అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# అటల్ బిహారీ వాజ్‌పేయి మార్గంలోనే మోదీ పాలన

**.- హరీష్ బాబు**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహానికి మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹ ఈ నెల 11వ తేదీన సత్యసాయి జిల్లా ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన "అటల్ –మోదీ సుపరిపాలన యాత్ర" ఇవాళ అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ చేతుల మీదుగా చివరి విగ్రహావిష్కరణతో రాష్ట్రస్థాయిలో అధికారికంగా ముగిసిందని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దాదాపు 60 సంవత్సరాల రాజకీయ జీవితంలో పదిసార్లు లోక్‌సభ సభ్యుడిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా దేశ సమగ్రత కోసం,




దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేసిన మహానేత అని హరీష్ బాబు కొనియాడారు. 1999 నుండి 2004 వరకు ఆయన దేశ ప్రధానిగా సేవలందించిన కాలంలో స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్టు, జాతీయ రహదారి నెట్‌వర్క్ విస్తరణ, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి అనేక చారిత్రక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారని హరీష్ బాబు తెలిపారు.

# డయాలసిస్ కేంద్రమును మరింత అభివృద్ధి చేస్తాం

**- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : డయాలసిస్ కేంద్రమును మరింత అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, డాక్టర్ సోనియా, పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పోతుకుంట రోడ్డు వద్ద గల నూతన ఆసుపత్రి భవనములో డయాలసిస్ (రక్త శుద్ధి కేంద్రం) ప్రథమ వార్షికోత్సవమును రోగులు, సిబ్బంది ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనంతరం వారు డయాలసిస్ తో వైద్య చికిత్సలు అందుతున్న వారిని ప్రేమతో పలకరించి, అక్కడ వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. తదుపరి వారికి వైద్యం పట్ల మంచి భరోసా ఇస్తూ మంచి ధైర్యాన్ని నింపారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వారు మాట్లాడుతూ ఈ డయాలసిస్ కేంద్రం 2024డిసెంబర్ 25వ తేదీన ప్రారంభించబడి, నేటికీ ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మీయొక్క బాగోగులను గుర్తించడానికి తాము రావడం జరిగిందని. మీ సమస్యలను విని, ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమారి యాదవ్ దృష్టికి తప్పకుండా తీసుకొని వెళ్లి మరిన్ని సేవలు అందిస్తామని తెలిపారు. మొత్తం మీద అక్కడ వైద్యం అందుకుంటున్న రోగులు, వారి సహాయకులు వైద్యం తీరు పట్ల తమ




సంతోషాన్ని వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలను తెలిపారు. అనంతరం డయాలసిస్ రోగులకు స్పందన ఆసుపత్రి డాక్టర్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు డాక్టర్ సోనియా పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా రోగులకు మంచి వైద్య సికిత్సలను అందిస్తూ ప్రతిభగానపరిచిన అందరికీ వారు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ హాస్పిటల్ మేనేజర్ మునీంద్ర, టెక్నికల్ అసిస్టెంట్ వేణు, గణేష్, స్టాఫ్ నర్సు శశీల, సరస్వతి, షాహిదా తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు వేగవంతంగా పనులు

**-ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సాకే జయరాముడు**

రాప్తాడు మేజర్ న్యూస్ :దివంగత నేత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు , దివంగత నేత మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాల ఏర్పాటుకు నియోజకవర్గ కేంద్రంలో వేగవంతంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఎస్ జె ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సాకే జయరాముడు అన్నారు . ఈ సందర్భంగా గురువారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో



ఆధునిక అలంకరణతో మహానేతల విగ్రహాలను ఏర్పాటు చేసుకొ నేందుకు మండల తెదేపా నాయకులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి ఆధ్వర్యంలో త్వరలో ఘనంగా ఏర్పాటు చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో బండమీద పల్లె వెంకట్రాముడు తలారి శివ తదితరులు పాల్గొన్నారు.

# పేదల నాణ్యమైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**- మండల కన్వీనర్ పంపు కొండప్ప**

రాప్తాడు మేజర్ న్యూస్ :పేదలకు నాణ్యమైన వైద్యం కోసం అండగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామని మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు మండలంలోని గాండ్లపర్తికి చెందిన చింతకాయల చిన్న పుల్లమ్మ కు రూ. 40926 , ప్రసన్నయ్యపల్లి చెందిన గుర్తి అనిల్ కుమార్ కు రూ. 40350,మరోరు గ్రామానికి చెందిన పూజారి ఈశ్వరయ్యకు రూ. 1,40,000 ,బుక్కచెర్ల గ్రామానికి చెందిన కునుతూరు అర్చనకు రూ. 3,44,931 రూపాయల చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చులకు నిధులు మంజూరు చేస్తున్నారని నాణ్యమైన వైద్యం కోసం పేద ప్రజల ఇబ్బందులు తెలుసుకొని ఎక్కువ శాతం వైద్య ఖర్చులకు నిధులు మంజూరు చేస్తున్నారని మొత్తం 5,66,207 రూపాయల




చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతకు, మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెదేపా నాయకులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెదేపా ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగులకుంట కృష్ణ , క్లస్టర్ ఇన్చార్జి సోమర నారాయణస్వామి ,భోగినేపల్లి రాము ,హిందూపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డిష్ వెంకట్ రాముడు ,మాజీ కన్వీనర్ నారాయణస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ కదిరప్ప జూటూరు రామకృష్ణ తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ తొలి కర్తవ్యం

**- చెక్కుల పంపిణీలో హరీష్ బాబు**

శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ధర్మవరం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 56 మంది లబ్ధిదారులకు రూ. 30,49,551 విలువైన చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. హరీష్ బాబు మాట్లాడుతూ.... వైద్య సంబంధిత అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటున్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ఈ తరహా ఆర్థిక సహాయ కార్యక్రమాలు లబ్ధిదారుల కుటుంబాలకు నిజమైన ఊరటనిచ్చే విధంగా నిలుస్తున్నాయని అన్నారు.

# వేమరెడ్డి విగ్రహ ఆవిష్కరణకు ఎంపికు ఆహ్వానం

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని కనకదాస్ సర్కిల్లో ఏర్పాటు చేయనున్నారు. యోగి వేమన విగ్రహ ఆవిష్కరణకు రావలసినదిగా హిందూపూర్ పార్లమెంట్ సభ్య లు బికే పార్థసారథికి ఆహ్వాన ప్రతిక అందజేశారు. తెలుగు దేశం



పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అశ్వార్థరెడ్డి రెడ్డిఆధ్వర్యంలో సంఘానికి చెందిన నాయకులు అనంతపురంలోని యంపి పార్థసారథి నివాసానికి వెళ్లి జనవరి 19 గోరంట్ల పట్టణంలో వేమరెడ్డి విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా తప్పక హాజరు కావాలి కోరుతూ పత్రికను అందజేశారు. కచ్చితంగా హాజరు హాజరు అవుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మధు సుధన్ రెడ్డి, వీర నారాయణ రెడ్డి, రంగారెడ్డి, వెంకట రంగారెడ్డి, నాగభూషణరెడ్డి, అరుణ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# జిల్లా టీడీపీఉపాధ్యక్షులుగా పరంధామ యాదవ్

**హర్షం వ్యక్తం చేసిన రామగిరి టిడిపి నాయకులు..**



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి వచ్చి, మాజీ ఎంపీపీగా ఎదిగి నేడు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గొప్ప నేత పరంధామ యాదవ్ అని రామగిరి మండల టిడిపి నాయకులు కొనియాడారు. ఇటీవలే పరంధామ యాదవ్ ను సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా రామగిరి మండలానికి చెందిన వ్యక్తి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల రామగిరి మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరంధామ యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంతటి గొప్ప పదవిని అప్పగించినందుకు పార్టీ కోసం కృషి చేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మన రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మండల టిడిపి నాయకులకు పనందామా యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరుణా సముద్రుడు ఏసుక్రీస్తు - పాస్టర్ జాన్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కరుణాసముద్రుడు యేసు క్రీస్తు అని పాస్టర్ జాన్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల ఎస్ఐయు చర్చిలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా క్రైస్తవుల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్ మాట్లాడుతూ అనంత ప్రేమ అపారదయ యేసు క్రీస్తు అని, పాపం అనేది కుష్టి వ్యాధి కంటే భయంకరమైనదని ఏసుప్రభు తప్ప ఆ వ్యాధి నుంచి మరెవరు తప్పించలేరు అని తెలిపారు. అనంతరం పాస్టర్ జాన్ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో చర్చ్ కార్యదర్శి సుకుమార్, కోశాధికారి సౌభాగ్య, డీకెన్ మెంబర్స్, సంఘ పెద్దలు,అత్యధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన దీపిక..

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:హిందూపురం పట్టణంలోని 29వ వార్డు ముక్కిడిపేట నందు స్థానిక వార్డు కౌన్సిలర్ రోషన్ అలీ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శు



భాకాంక్షలు తెలియజేసిన హిందూపురం నియోజకవర్గ ఇంచార్జ్ టి యన్ దీపిక వేణు రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా 4వ వార్డు కౌన్సిలర్ గుడ్డం దాదు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా క్రిస్మస్



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** క్రీస్తు జన్మదినం సందర్భంగా గురువారం క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. మండల కేంద్రంలోని సి అండ్ ఐ జి మిషన్ చర్చితో పాటు పలు చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ విశిష్ట తను పాస్టర్ రెవరెండ్ డాక్టర్ ఎంజి జయ నందం వివరించారు. ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు నేర్పిన విధేయత, ప్రేమ, శాంతం, దయ గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. క్రమశిక్షణ, విధేయతతో మంచి ఫలితాలను, సంవృద్ధి ఈవులను అందుకోగలమన్నారు. క్రైస్తవులు క్రిస్మస్ ప్రత్యేక గేయాలను ఆలపించారు. కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో చర్చి కార్యదర్శి దార్ల రాజశేఖర్, చర్చి సీనియర్ సభ్యురాలు టి ఎం భారతి, సభ్యులు కె.బాలరాజు, సునీల్ కుమార్, ప్రభు కుమార్, అశీర్వాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నూతన సంవత్సర 2026 గాండ్ల సంఘం సత్య సాయి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో గురువారం సూర్య రిపోర్టర్ బసెట్టి గంగులప్ప నివాసం వద్ద క్యాలెండర్ అందజేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగానే నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి పుట్టపర్తి నరసింహులు, రాష్ట్ర యువజన సంఘం కన్వీనర్ పసల జగదీష్, హిందూపురం పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పాల్యం రామ సుబ్బమ్మ, గంగులప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గాండ్ల సంఘం ప్రతి సంవత్సరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. గాండ్ల సంఘం అభి వృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో గాండ్ల కులస్తులు పిల్లల విద్యాభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేశ రాజకీయాల్లో కూడా గాండ్ల కులస్తులు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నా రని వివరించారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ గాండ్ల కులస్తులు కావడం గర్వకారణం అన్నారు.

## ఎస్సైను సన్మానించిన సిపిఐ డి హెచ్పి ఎస్ ఐ నాయకులు



**తలుపుల, మేజర్ న్యూస్:** తలుపుల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చెన్నయ్య ను గురువారం సిపిఐ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు. అతి చిన్న వయసులో కష్టపడి ఉద్యోగం సాధించడం అభినందనీయమని మండల ప్రజలకు న్యాయం జరిగే విధంగా విధులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జగిలి ఈశ్వరయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, జిల్లా కోశాధికారి ఎల్వి రమణ, ఏఐవైఎఫ్ నాయకుల అశోక్, సిద్దయ్య, ఖాదర్బాషా, వెంగ ముని, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్లమడ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బడా హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. విశ్వనాథ రెడ్డి. జిల్లా గౌరవాధ్యక్షులు బి.బాబా ఫక్రుద్దీన్ జిల్లా సహాధ్యక్షులు కె.నర్సిరెడ్డి , జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పి. వెంకటేష్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, పూర్వ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా కదిరి బాలికల పాఠశాల హెచ్ఎం చలం తాడిమర్రి,కనగానపల్లి,గోరంట్ల, తలుపుల, అమడగూరు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ లక్ష్మీపతి రెడ్డి, ఓబులదేవరచెరువు, నల్లచెరువు, కదిరి, ముదిగుబ్బ,నల్లమాడ,బుక్కపట్నం,మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు , ఉపాధ్యాయులు సహచరులు తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ 1938 ఉపాధ్యాయ సంఘం. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే 2026 నూతన సంవత్సర క్యాలెండర్ సత్యసాయి జిల్లా నాయకులతో కలిసి ప్రారంభించడం సంతోషంగా ఉందని నాయకులు తెలిపారు.



## బలిజ సంఘం నూతన క్యాలెండర్‌ను
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

◆డిప్యూటీ సీఎం

◆పవన్ కళ్యాణ్ తోనే శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ



**కదిరి రూరల్ , మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ ఆలస్యం అవుతోందని బలిజ సంఘం సోదరులు భావోద్వేగానికి గురవుతున్నారని తెలిసినా కేవలం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ చేయాలనే పట్టుదలతో ఉన్నానని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం శ్రీమద్ లక్ష్మీనరసింహ స్వామి వారి కోనేరు సమీపాన పట్టణ బలిజ సేవా సంఘం వారు నిర్మిస్తున్న కళ్యాణమండపం ప్రాంగణంలో కూనక పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన నూతన క్యాలెండర్ ను కార్యక్రమానికి ఎమ్మెల్యే కందికుంట ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ గత పాలకుల మాదిరి చిన్న విషయాన్ని కూడా రాజకీయం చేసే విధంగా శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ లో ఎలాంటి నిర్లక్ష్యం గానీ రాజకీయ కక్షలు కానీ లేవని విగ్రహాలు, రోడ్లు, తాగునీరు, ఎలక్ట్రిసిటీ వంటి వాటి గురించి రాజకీయాలక తీతంగా ఆలోచిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయన ఇక్కడికి రావడంతో మన ప్రాంతానికి గుర్తింపువస్తుందనే ఆయనను పిలవడం జరిగిందని ఆయన కూడా తప్పకుండా వస్తానని మాట ఇచ్చారని, అలాగే తనకు కూడా మొక్కుబడి ఉన్నదని తెలిపారని కదిరికి జనవరి రెండో వారంలో విగ్రహావిష్కరణ పూర్తవుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా కులాలకు, మతా లకు అతీతంగా కదిరి లక్ష్మీ నరసింహ స్వామి ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేయడానికి చాలా పట్టుదలతో ప్రయత్నిస్తున్నామని ఇందుకు సంబంధించి మాకు సమయపాలన సరిపోవడం లేదని ఎవరైనా బాధ్యత కలిగిన వ్యక్తులు ముం దుకు రావాలని కోరారు. అలా ఎవరైనా ఉంటే పవన్ కళ్యాణ్ విగ్రహావిష్కరణ చేసే సమయంలో మీకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా కళ్యాణమండపం పూర్తి చేయడానికి సహకారం అందించే విధంగా మీకు శుభవార్త తెలియజేస్తామని తెలిపారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పటి నుండి మీరు నాతో పాటునే నడుస్తున్నారని మీరు చూపించే ప్రేమ ఆప్యాయతలను మరవనని అందుకు సదా కృతజ్ఞుడనని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నానన్నారు. కళ్యాణమంటపమనే చిన్న కోరిక నెరవేర్చ డానికి మాకు ఒక కమిటీని అందజేయాలని కుదిరితే వచ్చే దసరాకి పూర్తి చేసే విధంగా పవన్ కళ్యాణ్ వచ్చిన రోజు అందుకు కావలసిన విధివిధానాలతో పాటు విధులు కూడా మీకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ఉపాధ్యక్షులు రవీంద్ర, ఉప కార్యదర్శి తమ్మిశెట్టి రమేష్, కోశాధికారి గంగాధర్, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ చిన్న ఆంజనేయులు భాస్కర్ సుధాకర్ ఆదినారాయణ కృష్ణయ్య తో పాటు బలిజ కులస్తుల పెద్ద సంఖ్యలో బలిజ కులస్తులు పాల్గొన్నారు.

## అనాథాశ్రమానికి
# నిత్యవసర సరుకులు వితరణ



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని గాజులపల్లి గ్రామ కూడలిలో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ రోద్దం నరసింహారెడ్డి సతీమణి ఎం. సరోజమ్మ (రిటైర్డ్ టీచర్)11వ వర్ధంతి కుటుంబ సభ్యులు ఆశ్రమానికి నిత్యవసర సరుకులను అందజేశారు. సరోజమ్మ ఆమె జ్ఞాపకార్థం మాతృశ్రీ వృద్ధా ఆశ్రమంలోని వృద్ధులకు గత ఆరు సంవత్సరాలుగా మన ఆశ్రమానికి నిత్యవసరకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లాడుతూ సరోజమ్మ కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు జేసీబీలు
# టిప్పర్ పోలీస్ స్టేషన్‌కి తరలింపు



**పరిగి మేజర్ న్యూస్ ;** మండల పరిధిలోని యర్రగుంట పంచాయతీ చెరువులో నమ్మకమైనా పక్క సమాచారం యర్రగుంట గ్రామస్తులు బుధవారం రాత్రి సమయంలో మట్టి తరలిస్తున్నరాని పరిగి పోలీసులకు తెలిపారు వెంటనే ఎస్ఐ రంగడు యాదవ్ అక్కడికి చేరుకొని రెండు జేసీబీలు ఒక టిప్పర్ పోలీస్ స్టేషన్ కి తరలించి ఇరిగేషన్ వాళ్ళకి రేఫర్ చేశామని తెలిపారు. అదేవిధంగా మట్టి ఇసుక తరలించే వారిని గమనిస్తున్నామని అక్రమాలకి పాల్పడే వారిపై కేసులు నమోదుచేస్తామని తెలిపారు

## షోలోమ్ ప్రార్థన మందిరమున ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 25:** లోకానికి వెలుగైన క్రీస్తు బాటలో మనం నడవాలని ప్రేమ శాంతి సమాధానం ఐకమత్యంతో సమాజం ముందుకు పోవాలని మండల కేంద్రంలోని షోలోమ్ ప్రార్థన మందిరము పాస్టర్ ఎ టీ ప్రకాష్ రావు ఉద్బోధించారు. షోలోమ్ ప్రేయర్ చర్చిలో బుధవారం ఉదయం క్రిస్మస్ సంబరాల్లో భాగంగా పాస్టర్ ఏ టీ ప్రకాష్ రావు బైబిల్ వాక్య సందేశం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రేమ శాంతి సమాధానలే ఈ లోకాన్ని నడిపిస్తాయని లోక రక్షకుడైన ఏసుక్రీస్తు ఈ లోకంలో మనకు నేర్పిన మాదిరిగా జీవించాలని ఆయన వివరించారు. బుధవారం క్రిస్మస్ క్యారల్స్ క్రీస్తు పుట్టుక ను గూర్చిన పాటలు పాడుతూ క్రీస్తును కొనియాడారు. గురువులు విశ్వాసులు సిలువ మీద ఆరాధన కచేరి చేశారు. గురువులు భక్తులకు సామూహిక ప్రార్థనలు చేశారు. క్వయర్ బృందం క్రిస్మస్ గీతాలు ఆలపించారు. ఆరాధన అయిన వెంటనే ప్రార్థన మందిరమునకు హాజరైన యెహోవా ప్రీతి పాత్రులైన విద్యార్థినీ విద్యార్థులకు 150 ముందు స్కూల్ కిట్స్ లను బహుమతిగా వారికి క్రిస్మస్ వేడుకల్లో భాగంగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు పులోజీ రావు, ప్రశాంత్, కిరణ్, దేవకుమార్, ప్రవీణ్ మరియు యెహోవా ప్రీతిపాత్రులైన వారు అధిక సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# కదిరిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కదిరిఅర్బన్, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంలో గురువారం ఏసుక్రీస్తు జన్మదిన పురస్కరించుకొని క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగింది. పట్టణంలోని సి అండ్ ఐ జి చర్చిపాస్టర్ నేహయ్య, ఎల్ఐసి కార్యాలయం వద్దనున్న చర్చిలో పాస్టర్ ఇమ్మానియేల్, టీ. ఎం. సాంసన్, అడపాల వీధిలోని మర్కే చర్చిలో పాస్టర్ శామ్యూల్ విల్సన్ ఎల్డర్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణ సమీపంలోని ఉన్న ప్రార్థన మందిరాల్లో సైతం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా చర్చిలలో క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఏసుక్రీస్తు సువార్త శాంతి సందేశాలను తెలియజేశారు. పరిశుద్ధాత్మ కలిగిన ప్రభువు ఆశీర్వాదం ప్రతి ఒక్కరిపై ఉంటుందని, ప్రజలందరికీ ప్రభువు ఆశీస్సులు ఉంటాయని వివరించారు. సకల పాపాల నుంచి ప్రాణులను కాపాడేందుకు భూమిపై అవతరించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని వివరించారు. శాంతి, కరుణ, సహనం, ప్రేమ ,విలువలను ప్రపంచానికి చాటిన ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని పాస్టర్లు ఆకాంక్షించారు. విశ్వ మానవాళికి సన్మార్గం చూపించిన ఏసుక్రీస్తు కరుణామయుడు అని కీర్తించారు. ప్రార్థనల అనంతరం క్రైస్తవ సోదరులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది.



## క్రీస్తు బోధనలు

# సర్వదా ఆచరణీయాలు

**-క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**





రాయదుర్గం, మేజర్ న్యూస్:సర్వమానవాళి రక్షణకై దావీదుపట్టణంలో జన్మించిన క్రీస్తుఏసు బోధనలు సర్వదా ఆచరణీయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పట్టణంలోని మెసయ్యా మిరాకిల్ చర్చిలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జననం ఓ అద్భుతమని, మానవాళికి ఇచ్చిన ఒక గొప్ప సందేశమే ఆయన జీవితమన్నారు. పవిత్రమైన బైబిల్ ను ఓ పుస్తకంలా భావించవద్దని, ఆ పవిత్ర గ్రంథాన్ని క్షుణ్ణంగా పఠించి సన్మార్గంలో నడుస్తూ, ఇతరులు ఆచరించేలా తమ వంతుగా కృషి చేయాలన్నారు. ద్వేషం, అసూయ, కోపం విడనాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఇనాయత్, చిన్ని కృష్ణ, మల్లి తదితరులు పాల్గొన్నారు.

**ప్రేమ, క్షమాగుణంతోనే ప్రపంచశాంతి:**

ప్రేమ, క్షమాగుణం తోనే ప్రపంచంలో శాంతినెలకొంటుందని వైస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో గల క్రైస్త్ చర్చి క్రీస్తు సంఘం లో పాస్టర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడే తత్వంతో జీవనప్రమాణాలను పెంపొందిచుకోవాలని, శాంతిమార్గంలో పయనించి, సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రాయంపల్లి రామాంజినేయులు, కౌన్సిలర్ ఫక్రుద్దీన్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ నాయకుడు తిమ్మరాజు మరియు ఆనంద్, జయణ్ణ, ఇసాకప్ప, డేవిడ్ మల్లికార్జున, అమృత రాజు, విట్టర్, జ యపుత్ర పాల్గొన్నారు.

**ఘనంగా క్రిస్మస్ వేడుకలు:**

క్రిస్మస్ ను పురస్కరించుకుని పట్టణంలోని నేసేపేటలో వున్న ఎఫ్రతా, చర్చిఏరియాలో వున్న బాప్టిస్టు (గంట), క్రిష్టియన్ బ్రదరన్ అసెంబ్లీ, గిల్గాల్, బిటిపి రోడ్డులోని మేరిమాత చర్చి , ఎన్టీఆర్ కాలనీలోని హొసన్నా తదితర చర్చిలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు అలపించిన క్రీస్తు పాటలు పలువురిని భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. అలాగే ప్రేమవిందు ఏర్పాటు చేసి, పండుగ చేసుకున్నారు. సాయంత్రం వరకు క్రిస్మస్ తాతయ్య వేషాధారణ, చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ కాలనీలోని కింగ్ ఆఫ్ షాలెం చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల సందర్భంగా పేద మహళలకు పాస్టర్ కిరణ్ ఉచితంగా చీరలు పంపిణీ చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్ - రూ. 8 లక్షల విలువైన బంగారం రికవరీ





బత్తలపల్లి మేజర్ న్యూస్ : పోలీసులు చురుగ్గా వ్యవహరించి అంతర్ జిల్లా దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు, ముగ్గురు మైనర్లను (చట్టంతో సంఘర్షణలో ఉన్న బాలురు) ఆధీనంలోకి తీసుకున్నారు. వీరి నుండి సుమారు 8,00,000/- రూపాయల విలువైన 12 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు.నిందితుల వివరాలు వనర్చి కోటయ్య ఏ యోగి (30)డ్రైవర్, ఆదోని టౌన్. వనర్చి పిలీషా (25) ఆదోని టౌన్.సింధ్య శాంతి (23)ఆదోని టౌన్.వీరితో పాటు ముగ్గురు మైనర్ బాలురు ఈ నేరాల్లో పాలుపంచుకున్నారు.

**కేసు నేపథ్యం అరెస్ట్ వివరాలు:**

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ధర్మవరం ఎస్డీపిఓ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్, బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర మరియు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. గురువారం మధ్యాహ్నం బత్తలపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకు న్నారు. విచారణలో వీరు ఈ క్రింది నేరాలకు పాల్పడినట్లు అంగీకరించారు కేసు 1: డిసెంబర్ 23న బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద బస్సు ఎక్కుతున్న మహిళ బ్యాగు నుంచి 4 తులాల బంగారు గొలుసు చోరీ. కేసు 2: అదే రోజు తాడిపత్రి రోడ్డులో మరో మహిళ బ్యాగు నుంచి 4 తులాల బంగారు గాజుల చోరీ.పాత కేసు: 2022 డిసెంబర్‌లో ధర్మవరం-అనంతపురం బస్సులో ప్రయాణిస్తున్న మహిళ వద్ద బంగారు ఆభరణాల (గొలుసు, ఉంగరం, కమ్మలు) చోరీ

**పోలీసు అధికారుల అభినందనలు:**

కేసును ఛేదించి, రికార్డు సమయంలో సొత్తును రికవరీ చేసిన ధర్మవరం ఎస్డీపిఓ హేమంత్ కుమార్, సీఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర మరియు కానిస్టేబుళ్లు సుదర్శన్ నాయుడు, అనిల్ కుమార్, నాగార్జున, హెూంగార్డ్ అస్మాను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## తెదేపా హిందూపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వెంకట్ రాముడు



రాప్తాడు మేజర్ న్యూస్ :తెదేపా హిందూపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామానికి చెందిన బోయ డిష్ వెంకట్రాముడు నియమితులయ్యారు . ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు తన వంతు సహాయ సహకారాలు ఇన్నాళ్లు అందించానని పార్టీ పెద్దలు తన శ్రమను గుర్తించి హిందూపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే పరిటాల సునీతకు , పరిటాల శ్రీరామ్ కు మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అదేవిధంగా పార్టీ ఆశయాలకు కట్టుబడి గ్రామస్థాయి నుండి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కిట్లు కరువు

**-శస్త్ర చికిత్సకు ముందు టెస్టులు చేయాలంటే ప్రైవేటుకు దిక్కు**
**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో దారుణం**
**-మేల్కొని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికార వర్గాలు**
**-గత పది రోజులుగా ఇదే పరిస్థితి..**
**-టెస్టింగ్ టూల్స్ కావాలని అడిగితే నో స్టాక్ అంటూ నివేదికలు**
**-చోద్యం చూస్తున్న వైనంపై సర్వత్రా విమర్శలు**







అనంతపురం, మేజర్ న్యూస్, రాష్ట్రంలోని వైద్యాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రయోగాత్మకంగా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున పెద్దపీట వేస్తున్నామని ప్రగల్బాలు చెబుతున్న ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో శస్త్ర చికిత్సకు ముందు నిర్వహించే ప్రత్యేకమైన వైద్య పరీక్షలకు సంబంధించిన కిట్లు అందుబాటులో లేకపోవడం అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రస్తుతం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. కేవలం తమ ఏసీ గదులలో నిద్రిస్తున్న ఉన్నతాధికారులు ఆసుపత్రిలో జరుగుతున్న వ్యవహారాలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా నెలలకు లక్షలకు లక్షలు జీతాలు తీసుకొని చోద్యం చూస్తున్న వైనంపై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వంతో పాటుగా స్థానిక ప్రజాప్రతినిధులు వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకోవడమే తప్ప రోగులకు ఏమాత్రం సహకారం సహాయం అందించలేని దుర్భరమైన పరిస్థితి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో నెలకొంది. ఇందులో భాగంగా శస్త్ర చికిత్సలకు ముందు హెచ్ బీ ఎస్ ఏ జి (హైపటైటిస్ బి, సర్ఫేస్, యాంటిజెన్) కిట్లు అందుబాటులో లేకపోవడం పై తీవ్ర స్థాయిలో విమర్శలు వెలువెత్తుతున్నాయి. -పది రోజులుగా అందుబాటులో లేని కిట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలకు సంబంధించి శస్త్ర చికిత్సలు చేసే ముందు తప్పనిసరిగా హెచ్ బీ ఎస్ ఏ జి టెస్టులను చేయాల్సిన పరిస్థితి ఉంది. కానీ గత పది రోజుల నుంచి కనీసం కిట్లు లేకపోవడంతో అత్యవసర స్థితిలో తప్పని పరిస్థితుల్లో బయట డయాగ్నస్టిక్ సెంటర్ కు వెళ్లి పరీక్షలు చేసుకోవాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. పది రోజుల నుంచి కనీసం అందుబాటులో లేకపోవడంతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన అధికార యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్న వైనంపై రోగులతో పాటుగా వైద్యులు కూడా తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం కేవలం తమ పెత్తనాన్ని చలాయించుకోవడానికి ఆసుపత్రిని వాడుకుంటున్నారంటూ విమర్శిస్తున్నారు. దౌర్భాగ్యమైన ఇలాంటి పరిస్థితికి ఉన్నతాధికారుల వ్యవహారమే ప్రధాన నిదర్శనం అంటూ విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న నిర్లక్ష్యా నికి నిలువుటద్దంగా ఇక్కడి అధికార యంత్రాంగం చేస్తు న్న పాలన ప్రధాన కాం ఁణం అంటూ విమర్శిస్తు న్నారు. రోగులకు సంబం ధించి టెస్టులు చేయాల్సిన అవసరం ఉందని నివేదిక లను సంబంధిత ఫార్మసీ విభాగానికి పంపితే వారు ఏమాత్రం ఆలోచించకుండా నో స్టాక్ అని రాసి పంపుతున్నారంటూ వైద్యులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

**-లక్షలు వెచ్చించిన ఫలితం శూన్యం..** ప్రధానంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ప్రతినెల ఆయా విభాగాలలోని వాటికి అందించేందుకు ప్రత్యేకంగా లోకల్ పర్చేజ్ కింద 9 లక్షల మేర నిధులను కేటాయించి వాటి ద్వారా మందులను కొనుగోలు చేస్తున్నారని అయితే వాటిలో అత్యవసరమైన వాటిని కొనుగోలు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. లోకల్ పర్చేజ్ లో మందులను కొనుగోలు చేసిన సందర్భంలో భారీ మొత్తంలో వీరికి మామూలు అందుతున్నాయని ఉద్దేశంతోనే వారు అవసరమైన వాటిని కొనకుండా అడ్డుకుంటూ తమ వాటా అందితే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దల వ్యవహారంతోనే ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చొరవతో రోగులకు అవసరమైన వాటికి చొరవ చూపాలని కోరుతున్నారు.

# దుర్గమ్మ గుడిలో గుర్తించిన బుక్కరాయల రాగి పలక శాసనం..

**మైనాస్వామి, డాక్టర్ ప్రతాప్ ..**

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం నసనకోట గ్రామంలో ప్రఖ్యాతిగాంచిన దుర్గమ్మ గుడిలో గురువారం బుక్కరాయల వారి రాఖి పండుగ శాసనాన్ని గుర్తించారు. చరిత్రకారుడు మైన స్వామి గురువారం దుర్గమ్మ గుడిని సందర్శించి విజయనగర సామ్రాజ్య చక్రవర్తి సంగమవంశానికి చెందిన మొదటి బుక్కరాయల రాగి పలక శాసనాన్ని పరిష్కరించినట్టు తెలిపారు. గంగంపల్లి కి చెందిన చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ ప్రతాప్ ఆహ్వానం మేరకు గురువారం నాడు పరిశోధకుడు శ్రీధర్ తో కలిసి నసనకోటలో ఆయన పర్యటించారు. శాలివాహన సకవర్షం 1273 నందన నామ సంవత్సరం వైశాఖ బహుళ ద్వాదశి... అంటే సామాన్య శకం 1352 మేలో నసన గ్రామం మరియు పరిసర గ్రామాలకు "గౌడ" మరియు "దేశి గౌడ" అనే గ్రామాధికారులను నియమిస్తూ చక్రవర్తి బుక్కరాయలు రాగిపలక శాసనాన్ని రాయించారన్నారు. (వాస్తవానికి 1352 లో హరిహరరాయలు రాజ్యపాలన సాగిస్తున్నాడు.) గుత్తి రాజ్యం పాలెజ స్థలం కనగానపల్లె పరిధిలోని నసన గ్రామం గౌడగా కొడిద కాపు చోడమరెడ్డిని రాజు నియమించాడు. పేరూరు, కుంటిమద్ది, కొమర గుండు,భైరవునితిప్ప, ముష్టి కోవెల, వల్లూరు,వకజంక, కేతగానిచర్ల, వరగెర, తిరుమణి, బల్ల సముద్రం తదితర గ్రామాలకు "దేశి గౌడ"లను గ్రామాధికారులుగా పేర్కొంటూ వారందరికీ పెద్ద గౌడగా పెద్ద చోడమరెడ్డినినియమించినట్టు శాసనం చెబుతున్నదని మైనాస్వామి వివరించారు. కనగానపల్లి మరియు నసన ప్రాంతాలను పరిపాలన చేయడానికి గ్రామాధి కారులు, గ్రామాల వృత్తి పనివారి వివరాలు, వారికి కేటాయించిన భూములు గల ఊర్ల సరిహద్దులు వంటి విషయాలను అందులో పేర్కొన్నారు. గ్రామ పాలకుల పేర్లతోపాటు గణికుల పేర్లను కూడా ప్రస్తావించడం నాటి పాలనా పద్ధతులకు శాసనం అద్దం పడుతున్నదని చరిత్రకారుడు తెలిపారు. పౌరోహితుడు మాడుగుల



తిమ్మయ్య, గణికుడు నందవరం తిమ్మయ్య, మరో గణికుడు కన్నడ రామయ్య, తలారికాడు రాముడు, విశ్వకర్మ, కుమ్మరి,రజక వంటి గ్రామ వృత్తికారులకు రాజు బుక్కరాయలు భూమిని దానంగా ఇచ్చాడు. ప్రతి గ్రామాధికారి గౌడ పెద్దచోడమ రెడ్డి చెప్పినట్టు నడుచుకోవాలని రాజు ఆదేశించాడు. రాగి పలక శాసనం రెండో వైపు పై భాగంలో సనప రాజుల వరప్రసిద్ధి అని ఉండగా చివరి భాగంలో "శ్రీ విరూపాక్ష" అని ఉందని మైనాస్వామి పేర్కొన్నారు. రాగి పలక ముందు భాగంలో సూర్యుడు- చంద్రుడు, చక్రము- శంఖం, తిరునామాలు, యజ్ఞవాటిక వెనుక భాగంలో కింది వైపున నాగలి గుర్తులు ఉన్నాయని ఆయన తెలియజేశారు. పెన్నా నది పరిసర గ్రామాల భూములను దానం చేయడం, కాలువల ద్వారా పెన్న నీటిని మళ్లించి వ్యవసాయ అభివృద్ధికి విజయనగర పాలకులు ఎంతగానో పాటుపడినట్టు శాసనం తెలుపుతున్నది. నసనకోట గ్రామదేవత దుర్గమ్మ వార్షిక ఉత్సవాల సమయంలో రాగి పలకను గుడిలో ఉంచి పూజ చేస్తామని రాగి పలక శాసనాన్ని పరిరక్షిస్తున్న మారక భాస్కరరెడ్డి చెప్పారు. మాడుగుల ఆత్రేయ శర్మ, గంగాధర్, పూజారి ఎర్రప రెడ్డి, సుధాకర్,కట్టుబడి రామాంజనేయులు దుర్గప్ప తదితరులు దుర్గమ్మ గుడిని సందర్శించిన వారిలో ఉన్నారు.

# క్రిస్మస్ పండుగ మన జీవితాల్లో ప్రేమ, శాంతి, ఆనందం నింపాలి..





**-రామగిరి టిడిపి నాయకులు**

రామగిరి మేజర్ న్యూస్: క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ప్రేమ, శాంతి, ఆనందం నింపాలి అని రామగిరి మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. గురువారం క్రిస్మస్ పండుగ సందర్భంగా పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పేరూరు పంచాయితీ మరియు రామగిరి మండల క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా పేరూరు పంచాయతీ పరిధిలో బిలీవర్స్ చర్చ్ హెూసన చర్చ్ లో క్రిస్మస్ పండుగను ఆనందంగా, ఐక్యతతో జరుపుకున్నారు. అలాగే కేక్ కోయడం ఒక అందమైన సంప్రదాయం. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అందరూ కలిసి కేక్ కోసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు .యేసు క్రీస్తు జన్మదినమైన ఈ పర్వదినం మానవత్వం, క్షమ, సేవ భావాలను గుర్తు చేస్తుంది. ఈ క్రిస్మస్ మీ కుటుంబానికి ఆరోగ్యం, సంతోషం, ఐశ్వర్యం తీసుకురావాలని కోరుకుంటున్నాను. మీ అన్ని కోరికలు నెరవేరాలని, మీ ఇంట్లో ఎల్లప్పుడూ ఆనందం వెలుగులు వెలగాలని ఆకాంక్షిస్తున్నాము అనితెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కన్వీనర్ సుధాకర్, రామగిరి మండలం ఐ టీడీపీ అధ్యక్షులు బోయ గణేష్, పేరూరు అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ చైర్మన్ లక్ష్మీనారాయణ రెడ్డి, మండల యువ నాయకుడు లింగా శ్రీధర్ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు బిల్లే ముత్యాలప్ప, మండలం కో క్లస్టర్ చిత్తరంజన్,యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు బూత్ కన్వీనర్ చాంద్ బాషా, మైనారిటీ అధ్యక్షులు దాదా పీరా, స్థానిక ముఖ్య నాయకులు వెంకట్రామిరెడ్డి, వడ్డే అంజి,వడ్డే శ్రీనివాసులు, బెస్తమలకప్ప రమణ,సురేష్,ఈనైతుల్లా, అదిశేషు తదితరులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు

తాడిమర్రి: మేజర్ న్యూస్ :- భారతరత్న, మాజీ ప్రధానమంత్రి, భరతమాత ముద్దుబిడ్డ శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలు సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, తాడిమర్రి మండల అధ్యక్షులు దేవర రామ్మోహన్ , అసెంబ్లీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ శత జయంతి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజ్‌పేయి గారు దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి, ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన రాజకీయ జీవితం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెంచుగొల్ల రామాంజనేయులు, ఎస్.పి. పోతులయ్య, మండల ప్రధాన కార్యదర్శులు ఆర్వేటి ఆనంద్, భాస్కర్



నాయుడు, వైస్ ఎంపీపీ కృష్ణమ నాయుడు, మండల ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, చంద్రబాబు నాయుడు, మార్కెట్ డైరెక్టర్ నాగార్జున, మాజీ సర్పంచులు వెంకట నాయుడు, ఏటుకూరి నాయుడు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దళిత కుటుంబంపై దాడి

**బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ ఖండన**



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం పుల్లపల్లి గ్రామంలో దళిత (మాదిగ) కుటుంబంపై కులపేరుతో దూషణలు చేస్తూ దాడి చేసిన ఘటనపై బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ సాకే వినయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళపై దాడి, దోపిడీ, హత్యాయత్నం ఆరోపణలతో కూడిన ఈ ఘటనలో గాయపడిన బాధితులు ప్రస్తుతం ధర్మవరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సాకే వినయ్ కుమార్, సిపిఐ నాయకులు కుల్లయప్ప, ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు కేసుల వెంకటేష్, ఎస్సీ జన సంఘం ప్రతినిధులతో కలిసి ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన వినయ్ కుమార్ మాట్లాడుతూ, "నిరపరాధ దళితులపై కులపేరుతో దాడులు చేయడం భారత రాజ్యాంగానికి, మానవతా విలువలకు విరుద్ధం. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989 ప్రకారం ఇది తీవ్రమైన నేరం" అని అన్నారు. ఈ ఘటనలో పాత్ర వహించిన నిందితులపై ఐపీసీ సెక్షన్లతో పాటు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పోలీస్ రక్షణ, సంపూర్ణ వైద్య సహాయం, న్యాయ పరిరక్షణతో పాటు ప్రభుత్వం తరఫున తక్షణ పరిహారం ప్రకటించాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు అని సాకే వినయ్ హెచ్చరించారు.

# మోటివేషనల్ స్పీకర్ అవార్డు అందుకున్న ధర్మవరం పట్టణ వాసి బీరే విజయలక్ష్మి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన బీరే విజయలక్ష్మి మోటివేషనల్ స్పీకర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20, 21వ తేదీల్లో రీజియన్-1 స్ఫూర్తి సంస్థ నిర్వహణలో రెండు రోజులు పాటు ట్రైన్ ది ట్రైలర్ వర్క్ షాపును నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల నుంచి 30 మంది ట్రైనర్లు పాల్గొని వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్, స్టేజ్ ప్రజెంటేషన్ ట్రైనింగ్, మెదడాలజీ వంటి కీలక అంశాలపై సమగ్ర శిక్షణ పొందడం జరిగిందని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో తాను ప్రతిభ కనపరిచి తనకు ఉత్తమ మోటివేషనల్ స్పీకర్గా ఎంపికై అవార్డుతో పాటు సర్టిఫికెట్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ అవార్డును ముఖ్య అతిథులైన ఇంపాక్ట్ నేషనల్ సంస్థ ఫౌండర్ నాగేశ్వరరావు, యాక్టర్ ప్రదీప్ ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్ మాధవి, ఇంపాక్ట్ హెడ్ బోర్డ్ మెంబర్ శ్యామ్ రాథోడ్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస పెరుమాళ్ళ తదితరుల చేతుల మీదుగా తాను తీసుకోవడం జరిగిందని తెలిపారు. తాను నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడేలా మలచి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణలు ఇస్తానని తెలిపారు.

# భారతదేశానికి వాజ్‌పేయి ప్రధానమంత్రిగా చేసిన సేవలు అనన్యమైనవి

**- ఏపీ యుఎస్ అన్నం అరవింద్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : భారతదేశానికి వాజ్పాయ్ ప్రధానమంత్రిగా చేసిన సేవలు అనన్యమైనవని ఏపీయూఎస్ నాయకుడు అన్నం అరవింద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జిల్లా గౌరవ సలహాదారులు అన్నం అన్నం అరవింద్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత వాజ్పాయ్ చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1999 నుండి 2004 వరకు తన పదవీకాలంలో దేశ విద్య అభివృద్ధి కొరకు, గిరిజన మంచు ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు బాగా చదువుకొనుటకు సర్వ శిక్ష అభియాన్ అనే పథకంతో అందరికీ విద్యను అందించిన మహనీయులని తెలిపారు. ఒక విలక్షణ పథకమును ప్రారంభించి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించుటకు ప్రత్యేకమైన నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో విద్య అభివృద్ధి కొరకు పాటుపడిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సంజీవులు, రామాంజనేయులు, లక్ష్మీనారాయణ, యూనివర్సిటీ లెక్చరర్ వాసుదేవయ్య, వీహెచ్పీ వేణుగోపాల్, రామకృష్ణ, రిటైర్డ్ ఆర్టీసీ దూలప్ప తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** హమాలీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో టౌన్ హమాలీ యూనియన్ 2 వ మహాసభ కృష్ణుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది గా ఉన్న హమాలీ కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం చేసి బోర్డు ఏర్పాటు చేయాలని కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నా ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోలేదన్నారు. నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచుతూ చట్టం




పరిధిలోకి తీసుకురావాలన్నారు,హమాలీ కార్మికులకు ఇంటి స్థలాలు ఇచ్చి పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు,హమాలీ కార్మికులకు భీమా సౌకర్యం కల్పించాలన్నారు.రానున్న రోజుల్లో హమాలీ కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,జిల్లా కార్యదర్శి రాజు,అనంతపురము టౌన్ హమాలీ యూనియన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ వలి,నాయకులు ధనుంజయ,రాము, షరీఫ్, పరమేష్, పీరా, ఖాజా హుసేన్, రామకృష్ణ, శంకర తదితరులు పాల్గొన్నారు.



# విశ్వవాణి ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టురు మండల కేంద్రంలో గల విశ్వవాణి ప్రార్థన మందిరంలో శ్వాసులు సంఘస్తులు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. విశ్వాని ప్రార్థన మందిరం సంఘ పెద్దలు టైగర్ వన్నూరు స్వామి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ, సిరివాళ్ళం నాగభూషణం, ఎం లింగప్ప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో స్థానిక పాస్టర్ రెవరెండ్ లక్ష్మణ్, పాస్టర్ వన్నూరుస్వామి వాక్య సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై నరసింహారెడ్డి, జమిందార్ నాగరాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరినాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గురు ప్రసాద్, సిపిఐ పార్టీ నాయకులు నరసింహులు పాల్గొని ఏసుక్రీస్తు ప్రభువు మానవాళికి బోధించిన ప్రేమ, కరుణ దయాగుణం, త్యాగం, సోదర భావాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ప్రజలందరూ సన్మార్గంలో నడవాలని, విశ్వమానవాళికి తమ ప్రేమ తత్వంతో, వెలుగులు పంచిన కరుణామయుడు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని తెలియజేశారు. ప్రజలందరికీ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ నాగభూషణం, తిప్పేరుద్రప్ప, గంపల రామకృష్ణ, నోహాను, మొదలగు విశ్వాసులు పాల్గొన్నారు.



# సీయోను ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు మండల కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరం నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఇందులో అనేక గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. పిల్లలు ఆటపాటలతో వచ్చిన విశ్వాసులను అలరింపజేశారు. క్రీస్తును నమ్ముకున్న వారు ఏ విధంగా జీవించాలో అని నాటిక ద్వారా పిల్లలు ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ఉదయం ప్రార్థన కూడికలో చర్చి పాస్టర్ అయినటువంటి రెవరెండ్ సాకే మత్తయి క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం రెవరెండ్ సాకే ప్రసాద్ వాక్యోపదేశం చేశారు. ఇందులో భాగంగా ఏసుక్రీస్తు పాపులను ప్రేమించి రక్షించాడు అనే సందేశాన్ని బోధించారు. అనంతరం పిల్లలకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందించారు. అనాథలు అయినటువంటి మహిళలకు వృద్ధులకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవరెండ్ సాకే డేవిడ్ మరియు స్థానిక సంఘ కమిటీ సభ్యులు, పిల్లలు పెద్దలు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. వచ్చిన విశ్వాసులందరికి కూడా ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఇందులో వచ్చిన వారందరూ పాల్గొని దేవుని ఆశీర్వాదం పొందారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన భారతి

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సింగణహల్లి విద్యార్థిని మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగణహల్లి పాఠశాలకు చెందిన విద్యార్థి భారతి జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం 2025లో భాగంగా జాతీయ స్థాయిలో పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా సింగనహల్లి పాఠశాలకు చెందిన విద్యార్థి భారతి డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం అనే అంశం మీద వక్రతపు పోటీల్లో భాగంగా అనంతపురం జిల్లా స్థాయిలో మూడవ స్థానంలో గెలుపొందారు. రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపిక అయినట్లు డి ఆర్ ఓ మలోల పేర్కొన్నారు. అదేవిధంగా డిడిఆర్ఓ, మలోల, ఏసీఎంవో చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా స్థాయిలో ఎంపిక కాబడినందుకు తృతీయ బహుమతిగా రూ.2000లు బహుమతి పొందడం జరిగింది. ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు మలోలా తెలిపారు. మండలం నుండి జిల్లా స్థాయిలో బహుమతి పొందడం రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పై మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రహ్లాద, ఇతర సిబ్బంది విద్యార్థినిని అభినందించారు. రూరల్ ఏరియా నుంచి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మరింత ముందుకు వెళ్లాలని విద్యార్థిని ప్రశంసించారు.

# ఎమ్మెల్యే సహకారంతో క్రిస్మస్ సోదరులకు దుస్తులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న న్యూ సి అండ్ ఐజీ చర్చ్ మిషన్ లో కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు యంగ్ డైనమిక్ లీడర్ దేవినేని ధర్మతేజ అన్న సహకారంతో క్రిస్మస్ పర్వదిన సందర్భంగా మండలోని న్యూ సి అండ్ ఐజి మిషన్ చర్చ్ నందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు. అలాగే క్రైస్తవ సోదరుల 100 కుటుంబాలకు దుస్తులు పంపిణి చేశారు ఇందులో భాగంగా మండల టీడీపీ నాయకులు క్లస్టర్ తిమ్మరాయుడు, ఎస్టీ సెల్ అండేపల్లి ముత్యాలు, యువ నాయకుడు ఐపార్నల్లి బిల్లే ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ షఫీ, కదిరిదేవరపల్లి తెలుగు యువత నరేంద్ర, ఒంటరెడ్డిపల్లి నాగరాజు, హనుమంతు, క్రైస్తవ సోదరి, సోదరిమనులు పోస్ట్ మల్లేష్, ప్రభాకర్, సంఘ పెద్దలు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నంపల్లిలో ఘనంగా హిందూ సమ్మేళనం






**శెట్టూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉత్సవాలలో భాగంగా గురువారం శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కరిబసవ రాజేంద్ర మహాస్వాములు వారు, ప్రధాన వక్త సి నరేష్ కుమార్ రెడ్డి, ఆర్ ఎస్ ఎస్ జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ మాట్లాడుతూ ప్రతి హిందూ బంధువులందరూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలి, ప్రపంచంలో అన్ని మతాల్లోకెల్లా మన హిందూ ధర్మం గొప్పది అని అన్నారు. మన గడప లోపల మన కులం, గడప భయట మనమందరం హిందువులమే అనే భావన మనమందరిలో ఉండాలన్నారు. మన హిందూ ధర్మంలో ఎంతో మంచి సంస్కృతి సంప్రదాయాలు కలిగిన ధర్మం హిందూధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు వన్నురస్వామి, గౌరవ అధ్యక్షులు బంగారు మల్లారెడ్డి, ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంపర్క్ ప్రముఖ్ నరహరి, కండ బౌదిక్ ప్రముఖ్ వీరేంద్ర, ఉమేష్, వన్నూరస్వామి, రామిరెడ్డి, కరిడి గంగాధర, వెంకటేశులు, వేముల గిరి, చంద్రమోహన్, పూజారి ప్రభాకర్, లక్ష్మణ్, మల్లికార్జున, వేముల శ్రీనివాస్, గంగాధర, సుమన్ బాబు, పూజారి తిప్పేస్వామి, మర్రిస్వామి, గొల్ల శశికుమార్, నాగేంద్ర, గురుస్వామి, కుబేర్ యాదవ్, రాజశేఖర్, గంగాధర, శివ, వెంకటరమణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఆనంద్ ఎంపిక



**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం దర్గా, హొన్నూర్ గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు హెచ్, ఆనంద్ ను జిల్లా పార్లమెంట్ అధికార ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధికార ప్రతినిధి హెచ్ ఆనంద్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తన కుపదవి రావడానికి కృషి చేసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ వై కేసన్న, బొమ్మనహల్ మండలం టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రిస్మస్ వేడుకలకు దుస్తులు పంపిణీ చేసిన మండల టిడిపి నాయకులు





**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు చర్చిలో క్రిస్మస్ వేడుకలు సందర్భంగా మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. మండలంలోని సి అండ్ ఐజి మిషన్ చర్చ్ క్రిస్మస్ సోదరులకు బీరకామందిరంలో షాలోమా మందిరంలో అన్ని చర్చిల్లో ఉన్న క్రిస్మస్ సోదరి, సోదరులకు మండల టిడిపి నాయకులు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ వైస్ ప్రెసిడెంట్ షఫీ, రాళ్లపల్లి రామకృష్ణప్ప, ఆనంద్, సుధాకర్, పాస్టర్ డీలర్ల మండల అధ్యక్షుడు మెకానిక్ రఫీ, నారాయణస్వామి, చికెన్ భాష, సెల్ పాయింట్ మహమ్మద్ భాష, కరెంటు వన్నూరు స్వామి, భాష, మోపిడి నాగరాజు, సంఘ సభ్యులు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో అదరగొడుతున్న మాంటేస్సరి విద్యార్థులు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : మాంటేస్సరి స్కూలు విద్యార్థులు క్రీడలలో అదరగొడుతున్నారు. ఆ పాఠశాల విద్యార్థి ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ పోటీలకు గురువారం ఎంపికయ్యాడు. స్థానిక పట్టణంలోని మాంటేస్సరి స్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న ఎం. రిషికేష్ గోల్ షాట్ బాల్ ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ పోటీలకు ఎంపిక కావడం పట్ల స్కూల్ డైరెక్టర్స్ నాగార్జున, వంశీకృష్ణ, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు ప్రసాద్ బాబు, మహేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్స్ మాట్లాడుతూ.. ఈనెల 26 నుండి 28వ తేదీ వరకు తమిళనాడులోని తిరుచిలో జరుగుచున్నా ఆల్ ఇండియా ఫెడరేషన్ కప్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ బాలుర జెట్టులో పాల్గొంటారని తెలిపారు.

## శ్రీ దేవమ్మ దేవర జాతర మహోత్సవానికి నాయకులను ఆహ్వానించిన ధర్మతేజ



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్: ఉరవ కొండ మండలం రాకెట్ల గ్రామంలో వచ్చే నెల జనవరి 07 న జరిగే గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దేవమ్మ దేవర జాతర మహోత్సవా నికి రావాలని మున్సిపాలిటీ, మండలాల నాయకులు కర్లకుంట రామాంజనే యులు, డిష్ మురళి, డీలర్ శీన, కంబదూరు మండల నాయకులు లింగా సురేంద్ర దంపతులను, మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు, మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి, ఇతర నాయకులను కలసి ఆహ్వానించిన టీడీపీ నాయకులు దేవినేని ధర్మతేజ టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ మృతదేహానికి అంతిమ సంస్కారం



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో గుర్తుతెలియని మృతదేహానికి గురువారం అంతిమ సంస్కారాలు నిర్వహించారు. గుంతకల్ స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న సుమారు 60 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి ఈరోజు మధ్యాహ్నం మృతి చెందారు. ఈ విషయం ఆసుపత్రి సిబ్బంది రెండవ పట్టణ పోలీసులకు తెలియజేయగా, వారు ఆ నలుగురు సేవా సమితి వారికి సమాచారం అందించారు. దీంతో ఆ నలుగురు సేవా సమితి ఆధ్వర్యంలో పాత గుంతకల్ హిందూ స్మశాన వాటికలో మానవత్వంతో, గౌరవప్రదంగా అంతిమ సంస్కారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ మంజుల వెంకటేష్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, వంశీ, రత్నమ్మ, ఈరమ్మ, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపప్పూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ రెడ్డి



పెద్దపప్పూరు మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పెద్దవడుగూరు ట్రైనీ ఎస్సై గా చంద్రశేఖర్ రెడ్డి గత ఐదు నెలలుగా విధులు నిర్వహిస్తున్నారు. పెద్దపప్పూరు పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చంద్రశేఖర్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు చంద్ర శేఖర్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ ... ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని, అందుకు సహకరించాలని ప్రజలను కోరారు. అలాగే అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.





## క్రీస్తు బోధనలు మంచి మార్గంలో నడిపిస్తాయి

**- జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు**

**- యేసు కృపా మందిరంలో మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : ఏసుక్రీస్తు బోధనలు మనుషులను మంచి మార్గంలో నడిపిస్తాయనీ జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు, ఏసుకృపా మందిర సంఘ కాపరి నవీన్ కుమార్ తెలిపారు. అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలోని యేసు కృపా మందిరంలో సంఘ కాపరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. లీనా డేబోరా, దీనా జాయిస్ ఆరాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ యేసు ప్రభువు శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా మనమంతా కులం, మతం, ప్రాంతం,అతీతంగా క్రిస్మస్ పర్వదినాన్నిజరుపుకుంటామనీ తెలిపారు. క్రీస్తు జీవన గమనం, నేటికీ అందరికీ ఆచరణీయమని తెలిపారు.సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతి యుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయి. క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలుగుతూ.. ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరచుకోవాలి.లోక రక్షకుడు, సర్వోన్నతుడు, యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ రోజును సంతోషంగా, ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగాజరుపుకున్నారు.

నేను సత్యం గురించి, సాక్ష్యం ఇచ్చుటకు పుట్టితిని, సత్యం అనగా నేను లోకమునకు వెలుగై ఉన్నాను అనేకమంది ప్రజలు చీకటిలో ఉన్నారు. అందరినీ వెలుగులోకి నడిపించడానికి ఈ లోకానికి వచ్చాను, పాపులను రక్షించడానికి ఈ లోకానికి వచ్చాను, దుష్టనిక్రియలను లయం చేయడానికి ఈ లోకానికి వచ్చాను, ప్రతి మనిషిలోని దుష్టత్వమును తీసివేసి ఆశీర్వదించడానికి వచ్చాను, నేను కులాన్ని మార్చడానికి రాలేదు, మతాన్ని మార్చడానికి రాలేదు, మనుషుల హృదయాన్నిమార్చడానికి వచ్చాను. నేను ప్రేమ స్వరూపిని, క్షమించువాడును అని ఏసుక్రీస్తు ప్రభువు చెప్పెన్నాన్ని తెలియజేశారు. అనంతరం దుస్తులు దుప్పట్లు పంపిణీ చేశారు.

## ఆటో డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించిన ధర్మతేజ

**కాలిపోయిన ఆటోను సిఐ హరినాథ్, టిడిపి నాయకులతో కలిసి పరిశీలించిన.. ధర్మతేజ**

**ప్రభుత్వం నుంచి సాయం అందిస్తాం.. టిడిపి యువ నాయకుడు ధర్మతేజ**



కళ్యాణ్‌దుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణంలోని పార్వతి నగర్ లో నరేంద్ర కుమార్ టిడిపి కార్యకర్త, తన ఆటోను గత రెండు క్రితం అర్ధరాత్రి గుర్తిన వ్యక్తులు తగలబెట్టారు, విషయం తెలుసుకున్న ధర్మ తేజ పోలీసులు, నాయకులతో కలిసి ఆటో డ్రైవర్ నరేంద్ర కుటుంబాన్ని పరామర్శించి, కాలిన ఆటో ని పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మ తేజ మాట్లాడుతూ... ఇలాంటి దుర్మార్గానికి పాల్పడిన వ్యక్తులను పోలీసులు వెంటనే గుర్తించి శిక్షించాలని, బాధితుడు నరేంద్రకు ప్రభుత్వం నుండి సహాయం అందించేందుకు ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సహాయం చేస్తామన్నారు. పొట్ట కోసం ఆటోను నడుపుకుంటున్న టిడిపి కార్యకర్తపై గుర్తు తెలియని వ్యక్తులు ఇలాంటి అఘాయిత్యానికి పాల్పడడం దుర్మార్గపు చర్య అని, పోలీసులు వెంటనే ఇలాంటి అగైత్యాలకు పాల్పడిన వ్యక్తులకు కఠినంగా శిక్షించాలని సీఐ హరినాథ కు ధర్మతేజ విజ్ఞప్తి చేశారు.

## భోజనానికి వెళ్లిన స్నేహితుల మధ్య, తీవ్రస్థాయిలో గొడవ. స్నేహితుడు గొంతు కోసిన మరో స్నేహితుడు

**అనంత లో గొంతు కోసిన ఘటన కలకలం.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్** : అనంతపురం నగరంలో సంచలనం క్రిస్మస్ పండుగ సందర్భంగా స్నేహితులుగా కలిసి భోజనం చేసిన ఇద్దరు వ్యక్తుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ ఒకరి ప్రాణాల మీదకు తెచ్చింది. అనంతపురం నగరానికి చెందిన జనార్ధన్, సుధాకర్ అనే ఇద్దరు వ్యక్తులు వృత్తిరీత్యా డ్రైవర్లు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఇద్దరూ కలిసి భోజనానికి వెళ్లారు. భోజనం అనంతరం నగరంలోని ట్రిబుల్ ఎస్ బార్ సమీపంలో ఇద్దరి మధ్య ఏదో విషయమై వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ వాగ్వాదం క్షణాల్లోనే ఘర్షణకు దారి తీసి, తీవ్ర ఆగ్రహానికి లోనైన జనార్ధన్,సుధాకర్ గొంతు కోసినట్లు సమాచారం. ఈ ఘటనతో అక్కడి పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడిన సుధాకర్‌ను అత్యవసర చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుధాకర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, జనార్ధన్‌ను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. స్నేహితుల మధ్య గొడవకు గల అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పండుగ రోజున చోటుచేసుకున్న ఈ హింసాత్మక ఘటన అనంతపురం నగరంలో తీవ్ర కలకలం రేపింది.

## ఘనంగా దిమ్మగుడిలో క్రిస్మస్ వేడుకలు



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన పెద్దవడుగూరు తో పాటు మండలంలోని దిమ్మగుడి ఐఎన్ఈసి లో క్రిస్మస్ వేడుకలు సందర్భంగా . చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన ల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏసు ప్రభువును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవభక్తి గీతాలు, కీర్తనలు అలరించాయి. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు అనంతరం పాస్టర్ జయ ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ ఏసుక్రీస్తు అనుగ్రహంతోప్రతి ఒక్కరూ సుఖ:సంతోషాల తో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఏసునుస్మరించుకున్నారు.ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని, క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెల కొనాలని ఆకాంక్షించారు ప్రేమ భావాన్ని, సేవతత్పరతను, కరుణ , దాతఅత్వం, త్యాగం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహౌన్నత సందేశాలు మానవాళిని సత్యపదం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని అని తెలిపారు కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు

## సీ. అండ్ ఐ .జి మిషన్ చర్చ్ లో

# ఘనంగా క్రిస్మస్ పండుగ వేడుకలు..

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలో సి అండ్. ఐ. జి మిషన్ చర్చ్ లో గురువారం క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని



అంగరంగ వైభవంగా చర్చ్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు కేక్ కటింగ్ నిర్వహించి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చి కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రైస్తవుల దైవమైన ఏసుప్రభు జన్మదినాన్ని గుర్తు చేసుకుంటూ ప్రభువు ప్రజలకు చేసిన సేవలను వారు కొనియాడారు. ప్రతి మనిషి స్వార్థం విడి నాడాలని నిస్వార్థంతో ప్రజలకు సేవలు అందించాలని సమస్త మానవ పాప విమోచన కోసం ఏసుక్రీస్తు జన్మించాడని ప్రభువు ప్రేమ మార్గంలో పయనించాలని సూచించారు. అనంతరం అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పీటర్ పాల్ శెట్టి ప్రెసిడెంట్ టి ఏం భాస్కర్ , సెక్రటరీ తలారి పాల్ , జాయింట్ సెక్రెటరీ ఎంహెచ్ అనిల్ కుమార్, జాయింట్ ట్రెజరర్ ఎం ఎఫ్ భాస్కర్, డీకెన్ జోషఫ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి తెదేపాలో చేరికలు

**- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెదేపా జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం తెదేపా సత్య సాయి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అగళి మండలం హళ్లికేర, రొల్ల మండలం చెర్లోపల్లి అదేవిధంగా నీలకంఠాపురం గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన150 కుటుంబాలు వైసీపీని వీడి తెదేపా పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి నాయకులు పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో అగలి జెడ్పిటిసి ఉమేష్, ఐదు మండలాల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడిగా చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి

రాప్తాడు మేజర్ న్యూస్ : వైకాపా నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడిగా చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం చిట్రెడ్డి సత్యనారాయణ



రెడ్డి ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ని ఘనంగా గజమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైకాపా పార్టీ అధిష్టానం తనకు ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహించి గ్రామస్థాయి నుండి మండల స్థాయి నియోజకవర్గస్థాయి పార్టీ బలోపేతానికి కృషిచేసి 2029లో ఎమ్మెల్యేగా ప్రకాష్ రెడ్డిని చేసుకొనేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ సందర్భంగా పార్టీ అధిష్టానానికి మండల వైకాపా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## గ్రామ గ్రామాన క్రిస్మస్ వేడుకలు

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం మండల పరిధిలో కొండాపురం ఆవులు దొడ్ల టివిరాపురం వేపరాల తదితర గ్రామాలలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నరు ఈ సందర్భంగా ఉదయాన్నే క్రైస్తవ సహోదరులు చర్చిలో చేరుకుని యేసు నామం స్మరిస్తూ యెహోవానే తలుచుకొని బైబిల్ చదువుకొని మితాయి పంచుకొని ఒకరినొకరు శు



భాకాంక్షలు తెలుపుకున్నారు యెహోవా నాతో రక్షకుడు అని దేశ రక్షణ కోసం మన అందరిని కాపాడుకునే ప్రత్యక్ష దైవమని ఆయన నీడలో మనమందరం భక్తిశ్రద్ధలతో జీవిస్తే ఆయన మనందరినీ రక్షిస్తాడని మనందరి ప్రత్యక్ష దైవమని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## కూటమి ప్రభుత్వంలో

# క్రైస్తవులకు న్యాయం జరిగింది

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





గార్లదిన్నె మేజర్ న్యూస్ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలం పరిధిలో ని కల్లూరు గ్రామంలో క్రైస్తవ సోదరుల ఆహ్వానం మేరకు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అనంతరం కేకులు కట్ చేసి పిల్లలకు,క్రైస్తవ సోదర సోదరీమణులకు పంచి పెడుతూ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...."ఏసుప్రభు అంటే శాంతి, ఆనందం, ప్రేమకు ప్రతీక. క్రిస్మస్ పండుగ ప్రతి కుటుంబానికి సుఖశాంతులు తీసుకురావాలి" అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రైస్తవ సమాజానికి సంబంధించిన సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరిస్తూ, వారికి తగిన గౌరవం, న్యాయం అందిస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చర్చి పాస్టర్లకు ఏడాది గౌరవ వేతనం రూ. 60,000లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఒకే సారి విడుదల చేయడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని తెలిపారు. పోస్టర్లకు గౌరవ వేతనం ప్రారంభించి టీడీపీ ప్రభుత్వమేనని. 44,812 మంది క్రైస్త్యువులకు రూ. 22 కోట్లు సాయం అందించాం. 8427 మంది పాస్టర్లకు రూ. 5000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చర్చిలలో క్రిస్మస్ వేడుకలు శాంతియుతంగా, ఘనంగా జరుగుతున్నాయని ఆమె అన్నారు. అలాగే, జెరూసలెం యాత్రకు వెళ్లాలనుకునే క్రైస్తవ సోదరులకు కూటమి ప్రభుత్వం అవసరమైన సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, క్రైస్తవులకు గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ స్పష్టంగా చెప్పారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలపై అందజేసిన అర్జీలను స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## అత్యంత రుచిగల డ్రై ఫ్రూట్స్

# గుంతకల్లులో అందుబాటు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : అత్యంత రుచి గల డ్రైఫ్రూట్స్ ఇక గుంతకల్లులోని ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. గుంతకల్లు పట్టణంలోనే రైల్వే స్టేషన్ రోడ్డు, జట్కా స్టాండ్ దగ్గర జామియా మసీద్ ఎదురుగా డ్రై ఫ్రూట్ హౌస్ దుకాణంను గురువారం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభానికి గుంతకల్ తెదేపా ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి హాజరయ్యారు. ముందుగా షాప్ యజమానులు, సిబ్బంది నారాయణస్వామికి, తెదేపా నాయకులకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానం చేశారు. అనంతరం షాపులో ఉన్నటువంటి డ్రై ఫ్రూట్స్ గురించి తెలియజేశారు. ఎంతో రుచి గల, ఎన్నో రకాలు గల డ్రైఫ్రూట్స్ ప్రజలకు సరిపడు ధరకే ఇస్తున్నట్లు షాప్ యజమానులు తెలిపారు. ఇండియాలోని మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, గుజరాత్, ఢిల్లీ, తమిళనాడు, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలలో కలిపి మొత్తం 250 పైగా బ్రాంచెస్ ఉన్నట్లు, నాణ్యమైన డ్రై ఫ్రూట్స్ ను ప్రజలకు అందజేస్తున్నట్లు తెలిపారు. తెదేపా ఇంచార్జ్, నాయకులు డ్రై ఫ్రూట్స్ ను రుచి చూసి ఎంతో రుచిగా ఉన్నట్లు తెలిపారు. దుకాణానికి వచ్చినటువంటి కస్టమర్లకు తక్కువ ధరకే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, షాప్ యజమానులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ పండగ వేడుకలు...

హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:- హిందూపురం సూగూరు మారుతి లేఅవుట్ నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా బెతేల్ చర్చి పాస్టర్ సంఘ పెద్దలు మహాసేన నెల్సన్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే బాలకృష్ణ వక్తిగత కార్యదర్శి శ్రీనివాసులు , వీరయ్య , బాలాజీ, టిడిపి నాయకులు నాగరాజు , వెంకటేష్ , బేకరీ గంగాధర్, సుమో



శీన,మోదా శివ, క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చర్చి పెద్దలు కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను ఘనంగా సన్మానించి వారి కోరకు ప్రత్యేక ప్రార్థనలుచేసి ప్రభువు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.



## కన్నుల పండువగా క్రిస్మస్ వేడుకలు

కుందుర్పి(మేజర్ న్యూస్) కుందుర్తి మండల వ్యాప్తంగా అనేక గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన కుందుర్పితోపాటు మలయనూరు,నిజవల్లి,జంబుగుంపుల, అపిలేపల్లి మందలపల్లి, ఎర్రగుంట, మరిన్ని గ్రామాల్లో క్రిస్మస్ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కళ్ళు నిరమిట్లు గొలిపైవిద్యుత్ కాంతులతో చర్చలను అందంగా అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో చర్చ్ పాస్టర్ల ఆధ్వర్యంలో జరుపుకున్న వేడుకల్లో క్రిస్టియన్ సోదరీ సోదరులు పాల్గొన్నారు.

## హిందూపురంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు

హిందూపురం మేజర్ న్యూస్ : భారత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ సూచనల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి అధ్యక్షతన చిన్న మార్కెట్ పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర గురువారం వాజ్పేయి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో నిజాయితీ క్రమశిక్షణ నేర్పిన వ్యక్తి దేశం పై ఆయనకు ఉన్న శ్రద్ధ ప్రతి కార్యకర్తల్లోనూ ధైర్యాన్ని నింపిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్పేయి ని కొనియాడారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగిస్తామని వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు



ఆదిమూర్తి, టీకే బాబు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజ రెడ్డి,గోవింద్ రెడ్డి,గోవిందా, లక్ష్మీనారాయణ, వెంకటేష్,మహిళా మోర్చా భారతి,లక్ష్మీ,అనిత,వరలక్ష్మి, అశ్వత్తమ్మ,పట్టణ ప్రధాన కార్యదర్శి రవి,పాపన్న,డాలేశ్వర్,నరేష్, శివప్ప,శ్రీనివాసులు,నాగేష్,మూర్తి,పాత లింగ,జై కృష్ణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## వాజ్ పేయి సేవలు దేశానికి మార్గదర్శకం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అమరావతిలో నిర్వహించిన సభలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తో కలసి అనంతపురం జిల్లా బీజేపీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు దేశానికి మార్గదర్శకమని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా దూసుకుపోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్రీ కాపు రామచంద్ర రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి శ్రీ సంధిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ శ్రీ చిరంజీవి రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హల్కూరు కాంతరాజు పుట్టినరోజు వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హల్కూరు గ్రామం వైయస్సార్ విగ్రహం కూడలి నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతా రాజు పుట్టినరోజు వేడుకలు హలుకూరు స్థానిక వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు టపాకాయలు పేల్చి, కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, ఉప్పర్లపల్లి శివన్న, నాగేంద్రప్ప, రామ్మూర్తి, రంగస్వామి, నాగరాజు, నాగన్న, శంకర్, గోపాలకృష్ణ, సర్పంచ్ శివలింగప్ప, ఎంపిటిసి మైలారప్ప, ఎంపీటీసీ జ్యోతి శ్రీనివాస్, తిప్పేస్వామి, సిద్ధార్థ, రాఘవేంద్ర, పుట్టరాజు, చిదానంద, గంగన్న, శ్రీరామ్, మాజీ వాలంటీర్ సురేష్, రాజేష్, పాల్గొన్నారు.

## అమరాపురంలో ఘనంగా హల్కూరు కాంతరాజు పుట్టినరోజు వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముంబాగాన మడకశిర రోడ్డు నందు ఉన్న రిషిక డాబా ప్రాంగణం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతా రాజు పుట్టినరోజు వేడుకలు స్థానిక వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు మరియు తోటి వైకాపా నాయకులు కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమంతరాయ, మద్దనకుంట పంచాయతీ వైకాపా కన్వీనర్ పులికుంట రవికుమార్, ఉప్పర్లపల్లి శివన్న, డీలర్ రంగస్వామి, హలుకూరు రామమూర్తి, నిద్రగట్ట మంజునాథ్, డీలర్స్ శివన్న తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలంలో ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ముందుగా సజ్జలదిన్నె గ్రామంలో డ్రైనేజ్ మరమ్మతుల కోసం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సుంకులమ్మ పాలెం సిఎస్ఐ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. క్రైస్తవులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని సత్యసాయి కళ్యాణమండపం, షాదీఖానాలో జరిగిన వివాహ వేడుకల కు హాజరయ్యారు. అనంతరం నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు కార్యకర్తలు, జేసీ అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన :ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి



**గుడిబండ మేజర్ న్యూస్ :-**మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు ప్రభుత్వం అందిస్తున్న సెల్ ఫోన్లను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీ ఎం.ఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 438 సెల్ ఫోన్లను అంగన్వాడీలకు ఎమ్మెల్యే అందించారు. అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 44 అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తూ సంబంధిత ప్రొసీడింగ్ ఆర్డర్ల కాపీలను అంగన్వాడీలకు అందించారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.రాజు గారు మాట్లాడుతూ భావి తరాలకు ముందస్తు పాఠాలు బోధిస్తూ, వారికి నాణ్యమైన భోజనం అందిస్తూ, తల్లిలా లాలిస్తూ చూసుకునే అంగన్వాడీల సేవలను కూటమి ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోంది. అంగన్వాడీ సెంటర్లో చిన్న చిన్నగా పాఠాలు నేర్చుకోవడం మొదలు పెడుతున్న చిన్నారుల భవిష్యత్తును మంచి మార్గంలో పెట్టాల్సిన కీలక బాధ్యత అంగన్వాడీలపైనే ఉంది. ప్రారంభ దశలోనే మంచి అలవాట్లు నేర్పిస్తే...వారు పెద్దవారు అయినకొద్దీ ఆ మార్గంలోనే వెళతారు. ఇలా ప్రతి అంగన్వాడీ బాధ్యతగా పిల్లల భవిష్యత్తుకు ఊతమందించాలి. వారికి సరైన సమయానికి నాణ్యమైన భోజనం అందించాలి. గర్భిణిలు, బాలింతలకు ప్రభుత్వం అందించేటువంటి పౌష్టికాహారాన్ని బాధ్యతగా అందించాలి అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆగళి జెడ్పీటీసీ ఉమేష్, మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు పాల్గొన్నారు.

## చెత్తకు నిలయం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

### పండగొచ్చినా చెత్తను తొలగించరు



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 25** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రోజురోజుకు చెత్త మయంగా మారుతోంది. పండగొచ్చిన ఆసుపత్రిలో చెత్త మాత్రం తొలిగేది చాలా కష్టంగా మారింది. ఇటీవల నూతన కాంట్రాక్టర్ వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం రోజు రోజుకు పరిస్థితి మరింత దిగజారి పోయిందంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలు మామూళ్ల మత్తులో తోగుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం అత్యంత దారుణంగా మారిందని కనీసం పర్యవేక్షించాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి నిదర్శనంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి చేరిందంటూ విమర్శిస్తున్నారు. క్యాబిన్ లను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుకుంటున్న వాటిపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న చెత్త పై ఏమాత్రం లేకపోవడం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. తమ క్యాబిన్ సుందరంగా తీర్చిదిద్దుకోవడం కాదని ఆసుపత్రిలోని చెత్తను తొలగించడంలో పర్యవేక్షించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా అటల్ బిహార్ వాజ్‌పేయి జయంతి వేడుకలు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో అటల్ బీహార్ వాజ్ పేయి 101వ జయంతి వేడుకలు గురువారం బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల సంబంధించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..వాజ్‌పేయి లోకసభకు తొమ్మిదిసార్లు, రాజ్యసభకు రెండుసార్లు ఎన్నికై రికార్డు నెలకొల్పారు. భారత ప్రధానిగా, విదేశాంగ మంత్రిగా పార్లమెంట్‌కు చెందిన వివిధ ముఖ్యమైన స్థాయి సంఘాలకు ఛైర్ పర్సన్‌గా, స్వాతంత్రానంతర భారత దేశీయ, విదేశాంగ విధానానికి ఒక సమగ్రమైన, స్పష్టమైన, అర్థవంతమైన రూపాన్ని ఇవ్వడంలో వాజ్‌పేయి క్రియాశీలక పాత్ర పోషించారు. తన రాజకీయ ఎదుగుదలకు, భారత ప్రజాస్వామ్య వికాసానికి కూడా దోహదపడే విధంగా ఆయన ప్రజా జీవనం సాగింది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో రజక కార్పొరేషన్ డైరెక్టర్ వై. రామాంజనేయులు, మాజీ నియోజకవర్గ కన్వీనర్ చవ్వ రంగనాథరెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సింగిరి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు అమరవాణి, వీరభద్ర, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు అట్లా రాజశేఖర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శులు జూటూరు. ఓబిరెడ్డి, ఎం.వి. సుబ్బయ్య ఉపాధ్యక్షులు హెచ్. ఆర్.ఆనంద్ రెడ్డి, డి వంశి, ఖాజా భాను, డాక్టర్ నాగేశ్వరావు, కార్యదర్శి ఈ.ఈశ్వర్ నారాయణ, ట్రెజరర్ ఎల్ ఈశ్వర్ రాజు, ఎం. నందగోపాల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జి రంగా, ఎస్టి మోర్చా అధ్యక్షుడు ఎస్ సురేష్ కుమార్, యువ మోర్చా అధ్యక్షుడు ఎం.మధు, రూరల్ మైనార్టీ అధ్యక్షుడు జమాల్ వలి,బిజెపి సీనియర్ నాయకులు భోగతి. భీమ లింగేశ్వర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు బేతంపూడి విజయలక్ష్మి, బిజెపి నాయకులు కేశవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రేమవిందుకు హాజరైన వాల్మీకి సేవాదళ్ బుల్లెట్ లింగమయ్య

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పప్పూరు మండలం జూటూరు గ్రామంలో జెసి ఫ్యామిలీ వీరాభిమాని శిలాస్ క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన ప్రేమ విందులో వాల్మీకి సేవాదళ్ నాయకులు బుల్లెట్ లింగమయ్య పాల్గొన్నారు. ముందుగా ఆయన శిలాస్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు జరిపినట్లు తెలిపారు. రైతు సంఘం నాయకుడు పుష్ప నారాయణరెడ్డి,వాల్మీకి సంఘం తాడిపత్రి బోర్డపల్లి ఆది, ఎస్సీ ఎస్టీ గంగరాజు, రైతు సంఘం నాయకుడు నీలకంటేశ్వర్ రెడ్డి, వాల్మీకి సంఘం పెద్దపప్పూరు నాయకుడు కాయల శ్రీనివాసులు, వాల్మీకి సంఘాలు ఎస్సీ ఎస్టీ సంఘాలు బీసీ సంఘాలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## అప్పిరెడ్డి హరినాథరెడ్డికి ఆటా లిటరరీ ఎక్సెలెన్స్ అవార్డు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** సాహితీ సాంస్కృతిక రంగాలలో గత రెండు దశాబ్దాలుగా డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి చేస్తున్న విశేష కృషిని గుర్తించి అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) వారు ఆటా ఎక్సెలెన్స్ అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో డిసెంబరు 12 నుండి 27 వరకు జరుగుతున్న ఆటా వేడుకలు సందర్భంగా 27 వతేది సాయంత్రం రవీంద్ర భారతిలో జరగనున్న ముగింపు ఉత్సవసభలో ఈ అవార్డును హరినాథరెడ్డి అందుకోనున్నారు. డా అప్పిరెడ్డి హరినాథరెడ్డి రాయలసీమ ప్రాంతంలో వెలుగులోకి రాని అనేక సాహితీ సాంస్కృతిక అంశాలను, పత్రికలను వెలుగులోకి తెచ్చారు.సాధన పత్రికపై వీరు వెలువరించన పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడెమీ యువపురస్కారం కూడా 2014 లో అందుకొన్నారు. సాహిత్య పరిశోధనతో పాటు నిరంతరం రాయల సామాజిక సమకాలీన విషయాలపై వందలాది వ్యాసాలు రాసారు. కేవలం సాహిత్య పరిశోధనలకే పరిమితం కాకుండా వేమన అధ్యయన – అభివృద్ధి కేంద్రం, రాయలసీమ సాంస్కృతిక వేదిక, వేమన ఫౌండేషన్ తదితర సంస్థలు స్థాపించి విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు, రాయలసీమ సాంస్కృతికోద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గత దశాబ్దాకాలంగా రాయలసీమ మహాకవిసమ్మేళనాలు, సీమ సాహితీ పోటీలు, తెలుగు భాషా సాహిత్య కార్యక్రమాలు, ఉపన్యాసాలు, సదస్సులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ కొత్తతరం సాహిత్యరంగంలోకి రావడానికి కృషి చేసారు.వేమన భావాజాలం విద్యార్థులలోకి తీసుకెళ్ళడానికి ప్రతి ఏడాది వంద విద్యాసంస్థలలో పద్యపోటీలు నిర్వహిస్తున్నారు. ఆటా ఆహ్వానం పై చికాగో, నాటా ఆహ్వానం పై డల్లాస్ వెళ్లి సాహితీసభలలో పాల్గొన్నారు. అక్కడ అనేక సంస్థలనుండి ఇదివరకే పురస్కారాలు కూడా అందుకున్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు

తాడిపత్రి మండల పరిధిలోని నంద్యాల రోడ్డు, చుక్కలూరు క్రాస్ వద్ద రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే నిబంధనలు పాటించని వాహనదారులు కు ఎం.వీ.ఐ చలానా విధించినట్లు సీఐ. శివగంగాధర్ రెడ్డి తెలిపారు.

## వినియోగదారుల సేవలకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న జి సురేష్‌కుమార్




అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం 2025 ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ వినియోగదారుల దినోత్సవం బుధవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా ఐఏఎస్ అధ్యక్షతన రాష్ట్ర సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు ఐఏఎస్ ముఖ్యఅతిథిగా రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ఆర్ గోవిందరావు , లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ కృష్ణ చైతన్య పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వినియోగదారుల సంఘాలలో ఉత్తమ సంఘాలకు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాల, పౌరసరఫరా శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు ఐఏఎస్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్నట్టు వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి సురేష్ కుమార్ తెలియజేశారు.

## పోలీసులు విస్తృత తనిఖీలు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వీరాపురం ఫ్యాక్షన్ గ్రామంలో రూరల్ పోలీసులు విస్తృతంగా గురువారం తనిఖీలు చేపట్టారు. రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, ఎస్సై కాటయ్య, తన సిబ్బందితో కలిసి రౌడీ షీటర్లు, అనుమానుతుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఘర్షణ జోలికి వెళ్లకుండా ప్రశాంతంగా జీవించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉన్న పోలీస్ పీకేటును తనిఖీ చేశారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచించారు.

నూతనంగా నియమించిన అబ్జర్వర్లను సన్మానించిన ఎంపీపీ

## ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డికి సన్మానం

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:-** నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు మాజీ ఎంపీ ప్రస్తుత సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో నూతనంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు అబ్జర్వర్లను నియమించారు. అందులో భాగంగాకంబదూర్ రూరల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బి"అబ్జర్వర్ గా దొడగట్ట నారాయణ ని" కంబదూర్ టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ "అబ్జర్వర్ గా బ్రహ్మసముద్రం మండలం ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి ని" నియమించిన సందర్బంగా గురువారం కళ్యాణదుర్గం మండలం ఎంపిపి 'మార్తమ్మ ఆంజనేయులు' స్వగృహంలో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కళ్యాణదుర్గం మండలం వైస్ ఎంపీపీ అనురాధమ్మ, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి,వైయస్సార్సీపి వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకుడు- మాజీ వక్ఫ్ బోర్డ్ సభ్యుడు షేక్షావలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నరేష్,వైయస్సార్సీపి యువజన విభాగం తాలూకు ఉపాధ్యక్షుడు పులికల్ మల్లీ, వైయస్ఆర్సీపీ యువజన నాయకుడు వేణు, వైసిపి నాయకుడు కుర్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల అదుపులో మోస్ట్ వాంటెడ్

# చైన్ స్నాచర్ !



## అనంతపురం,కర్ణాటకలో , సుమారు 30 కేసుల్లో ఈ దొంగ ఉన్నట్లు సమాచారం

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం జిల్లా పోలీసులకు కీలక , సమాచారంతో, మహిళల మెడలోని బంగారు గొలుసులను దోచుకుంటూ కొన్ని, సంవత్సరాలుగా పోలీసులకు దొరకకుండా తప్పించుకుంటున్న కర్ణాటకకు చెందిన మోస్ట్ వాంటెడ్ చేంజ్ నేచర్ క్రిమినల్ ను, అనంతపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు , పోలీసులు పక్కా ప్రణాళికతో నిర్వహించిన ఆపరేషన్‌లో మోస్ట్ వాంటెడ్ చైన్స్, స్నాచర్,పట్టుబడ్డాడని విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుతం అతడిని పూర్తిస్థాయిలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది.కర్ణాటకకు చెందిన ఈ దొంగ, గత కొన్ని సంవత్సరాలుగా మహిళలను లక్ష్యంగా చేసుకుని, ఒంటరిగా ఉన్న సమయంలో లేదా రద్దీ ప్రాంతాల్లో చాకచక్యంగా బంగారు గొలుసులు లాక్కొని పరారవుతూ పోలీసులకు , దొరక్కుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అనంతపురం జిల్లా మాత్రమే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోనూ అతడిపై పలువురు కేసులు నమోదై ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దొంగిలించిన బంగారాన్ని కర్ణాటకకు చెందిన కొంతమంది మార్వాడీలకు విక్రయించినట్లు విచారణలో కీలక సమాచారం లభించినట్లు విశ్వసనీయ సమాచారం, ఈ క్రమంలో పోలీసులు ఇప్పటికే, కర్ణాటక కు చెందిన, కొంతమంది బంగారం కొనుగోలు చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.దొంగలించిన బంగారం కర్ణాటకలో ఉన్న, వ్యక్తికి చేరినట్లు సమాచారం ఉండటంతో, ఈ కేసు అంతర్జాతీయ కోణంలోనూ మలుపు తిరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.ప్రాథమిక విచారణలోనే సుమారు 250 గ్రాముల బంగారానికి సంబంధించిన ఆధారాలు లభించగా, పూర్తి విచారణ అనంతరం మరింత బంగారం రికవరీ అయ్యే అవకాశము,ఉన్నట్టు,ఈ కేసులో దొంగ తో, పాటు బంగారం కొనుగోలు చేసిన మార్వాడీల పాత్రపై కూడా లోతైన విచారణ కొనసాగుతోంది. త్వరలోనే ఈ కేసుకు సంబంధించి పోలీసుల నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం

# కృషి చేయండి

### నూతన చైర్మన్ బల్లా పల్లవికి ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

### పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించిన బల్లా పల్లవి పల్లవిని కూడా సత్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పనిచేయాలని నూతన చైర్ పర్సన్ బల్లా పల్లవికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా నియమితులైన బల్లా పల్లవి, ఆమె భర్త బల్లా సురేష్ అర్బన్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే దగ్గుపాటిని మర్యాదపూర్వకంగా కలిశారు. భారీ గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పల్లవిని శాలువాతో ఎమ్మెల్యే సత్కరించారు. తనకు ఈ అవకాశం వచ్చేలా చేసినందుకు బల్ల పల్లవి ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ అన్నది రైతులకు సేవ చేసే ఒక అదృష్టమని ఇలాంటి అవకాశం కొందరికి మాత్రమే వస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మార్కెట్ యార్డ్ లో రైతులకు సౌకర్యాలు కల్పించడంతో పాటు పంట ఉత్పత్తులను అమ్ముకునే విధంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సరిపుటి రమణ, మణికంఠ బాబు, నారాయణస్వామి యాదవ్, లక్ష్మీనాయుడమ్మ, పులభాష తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాలు

# బహిరంగ సభకు తరలిరండి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో వచ్చే జనవరి 18న నిర్వహించే సిపిఐ శతా జయంతి ఉత్సవాల బహిరంగ సభకు .. సిపిఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్ పిలుపునిచ్చారు. అనంతపురం రూరల్ మండలం మన్నిలా గ్రామంలో గురువారం నిర్వహించిన సిపిఐ స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ 1925లో కాన్పూర్లో ఆవిర్భవించిన సిపిఐ ...2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలను పూర్తి చేసుకుంటుందన తెలిపారు. వందేళ్ల చరిత్రలో సిపిఐ దేశ సమైక్యత సమగ్రత కోసం సమరశీల పోరాటాలు చేస్తూనే ఉందని, దేశ స్వాతంత్రం కోసం నిర్బంధాలను నిషేధాలను అరెస్టులు జైలు తుపాకి తూటాలను ఉరికంబాలలు లెక్కచేయకుండా జనంలో జైలులో పోరాటం చేసి రవి అస్తమించని సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకుల నుండి దేశాన్ని విముక్తి చేయడంలో అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు. భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం లో ఎందరో వీరుల ప్రాణ త్యాగాలు అజరామరమైనవి అని, బ్యాంకుల జాతీయకరణ రాజాభరణాల రద్దు భూ సంస్కరణచట్టం సాధించిందనీ కార్మికుల పనిగంటలు కనీస వేతన చట్టం, మహాత్మా గాంధీ.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,సమ చార హక్కు చట్టం,విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది విద్యారంగా నిరుద్యోగ సమస్యలపై దళిత గిరిజన మహిళలు మైనారిటీల సమస్యలపై పరిరక్షణ కోసం వ్యవసాయ రంగా పరిరక్షణ కోసం ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయం సమగ్ర సాధన కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి నరేష్ ,గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి వైయల్ రామాంజనేయులు ,రైతు సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి వన్నారెడ్డి, రూరల్ మండలం సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, మన్నేల వెంకట్ రాముడు, సూరి, శారద ,నగేష్, రామాంజనేయులు, అజయ్ ఓబులేసు వంశీ నారాయణస్వామి, హరీష్, ఓబులయ్య, శంకరయ్య, రామకృష్ణ ,ఆంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### నారాయణ పాఠశాలలో

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని ప్రిన్సిపాల్ సర్ఫరాజ్ ఖాన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సాటి మనిషి పట్ల ప్రేమ, దయ కలిగి ఉండి నిస్వార్థంగా సేవ చేయడం, మనకు కీడు తలపెట్టిన వారినైనా సరే క్షమించగల గొప్ప గుణం కలిగి ఉండటం క్రీస్తు చరిత్ర నుంచి మనం నేర్చుకోవాల్సిన సుగుణాలని విద్యార్థులకు వివరించారు. క్రిస్మస్ వేడుకలు విద్యార్థుల జీవితాలలో కొత్త కాంతులను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హరిత తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### నూతన తెదేపా ఉపాధ్యక్షులు రత్నమ్మ కే నరసింహామూర్తిని

## సన్మానించిన సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 25:** మండల కేంద్రంలోని స్థానిక మాజీ జెడ్పిటిసి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా రత్నమ్మ కే నరసింహమూర్తి ను నియమించడంపై స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ తోటి సన్నిహితులతో కలిసి వారికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ముున్ముందు ఇంకా మహోన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ సంఘం అధ్యక్షుడు బంగారు పాల్యం తిప్పేస్వామి, విరుప సముద్రం మంజన్న, దేవరాజు, సొసైటీ కార్యాలయ సహాయ కార్యకర్త రాకేష్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## అవినాష్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిని నల్లమాడ మండలం దొన్నికోట గ్రామానికి చెందిన నాయకులు కలిసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజే సినట్లు నాయకులు తెలిపారు. మండలంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతం చేయడంకోసం నాయకులతో కలిసి కృషి చేయాలని ఆయన నాయకులకు సూచించినట్లు తెలి పారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు సిద్ధార్థ, యువ నాయకులు నాగరాజునాయుడు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కలిమిశెట్టి లక్ష్మీనారాయణ, గడ్డం సుధాకర్ తదితరులు ఉన్నారు.

## జిల్లా తెదేపా ఉపాధ్యక్షులుగా రత్నమ్మ కే నరసింహమూర్తికి రావడం పై హర్షం వ్యక్తం చేసిన దేవగానపల్లి మంజునాథ్ యాదవ్



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 25:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పార్లమెంటు జిల్లా నూతన తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా అమరాపురం మండలానికి చెందిన సుదీర్ఘ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి అయినటువంటి రత్నమ్మ కే నరసింహమూర్తి కు ఈ అవకాశం కల్పించడం పై అమరాపురం మండలం యాదవ సంఘం అధ్యక్షులు దేవగానపల్లి మంజునాథ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు లోకేష్ బాబుకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ యాదవ్ కు, జిల్లా నూతన అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అలానే నూతన జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కే రత్నమ్మ నరసింహా మూర్తి లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు మంజునాథ్ యాదవ్ తెలిపారు.

## 18 వ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి.. సిఐటియు

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నిజాంవలి కాలనీలో సిఐటియు అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ సిఐటియు ఆలిండియా మహాసభలు ఆంధ్రరాష్ట్రంలో మొదటిసారిగా జరుగుతున్నాయని, ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరిస్తున్న కార్మిక ,ప్రజావ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యా చరణ రూపొందిస్తామని, ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, బీడీ కార్మికులకు సంక్షేమ చట్టం చేయాలని, దేశంలోని కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, తీర్మానాలు చేయబోతున్నామన్నారు. జనవరి 4వ తేదీన



విశాఖపట్నం మున్సి పల్ గ్రౌండ్ లో లక్షలాది మంది కార్మికులతో ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ మహాసభల జయప్రదం కోసం బీడీ కార్మికుల నుండి ఆర్థిక సాయం కోరుతూ ఇంటింటికి తిరిగారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్ నరసింహులు, నాయకులు ముస్తాక్, బాబ్జాన్, రామ్మోహన్, తాజుద్దీన్, ఫాజిల్, శాంతి బాయి, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సిఐటియు ఆలిండియా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ

**తలుపుల, మేజర్ న్యూస్ :** ఈనెల 31 తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు ఆలిండియా 18 మహా సభల పోస్టర్లను గురువారం తలుపుల మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి సాంబశివ, మండల కన్వీనర్ భాషలు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లా డుతూ ఆలిండియా మహా సభలు రాష్ట్రం లో మొదటిసారి జరుగుతున్నాయని తెలిపారు. దేశంలోని కార్మికులకు వేతనాలు అమలు చేయాలని దేశంలో కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్సులు రద్దు చేయాలని ఇతర వాటిపై మహాసభల్లో తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. మహాసభ బహిరంగ



సభకు, ర్యాలీలో అధిక సంఖ్యలో కార్మికులు ఉద్యోగులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, అరుణమ్మ,గంగమ్మ శివమ్మ అశోక్, చిన్నదొడ్డప్ప, మహేష్, శివమ్మ, గంగోజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### తెదేపా జిల్లా కార్యదర్శిని

## సన్మానించిన టిడిపి నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీలోనూతన కమిటీలు నల్లమాడ మండలానికి చెందిన పఠాన్ అబ్బాస్ ఖాన్ ఎంపిక చేయడంపై గురువారం టిడిపి నాయకులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నల్లమాడ చెందిన పఠాన్ అబ్బాస్ ఖాన్ ను జిల్లా కార్యదర్శిగా నియమించిన శుభ సందర్భంగా సత్యమ్మ సర్కిల్లో సత్యమ్మదేవాలయం వద్ద పూజల నిర్వహించి, కాయ,కర్పూరముల సమర్పించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణంనాయుడు, కోట్ల దేశాయి మంజునాథరెడ్డి, పల్లపు ప్రతాప్, ఎం.నరసింహులు, పి.రవీంద్ర, ఎస్. కేశవరెడ్డి, డీలర్ గంగరాజు, పాపారాయుడు, నారాయణనాయక్, రాజు, రామ చంద్ర, నాగేంద్ర, అగ్గి రాముడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలకూరు కాంతరాజు జన్మదిన వేడుకలు.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో గురువారం వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలకూరు కాంతరాజు జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయనకు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి టిడిపల్లి రంగనాథ్, హరే సముద్రం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, నీలకంఠాపురం తిప్పేస్వామి, పట్టణ వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఎస్.బాబు, పట్టణ కార్యదర్శి నరసింహప్ప వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపిపై అసత్యపు ప్రచారాలు మానుకోవాలి



**మడకశిర మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని, వాటిని వెంటనే ఎత్తివేయాలని వైయస్సార్సీపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైయస్సార్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కదిరి నియోజకవర్గం, తనకల్లు మండలం, ముత్యాలవారి పల్లె లో గర్భిణీ స్త్రీని అజయ్ దేవ అనే వ్యక్తి కాలితో తన్నాడని, అతను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త అని టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. అజయ్ దేవ అనే వ్యక్తి ఏ రోజూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకోలేదన్నారు. తనకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి సభ్యత్వం లేదని,తను కరుడుగట్టిన జనసేన పార్టీ కార్యకర్త అని, తన సోషల్ మీడియా అకౌంట్‌లలో కూడా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఫోటోలే దర్శనమిస్తాయన్నారు. తన ఒంటిపై పవన్ కళ్యాణ్ ట్యాటూలే కనిపిస్తాయన్నారు. అందుకు సంబంధించిన సాక్ష్యాలు కూడా సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయన్నారు. కదిరి ఘటనపై జనసేన పార్టీకి చెందిన స్థానిక ఎంపీటీసీ అమర్ మాటలు వింటే అర్థమవుతుందని అతని సోదరి కూడా తన అన్న జనసేన పార్టీ కరుడుగట్టిన కార్యకర్తని పవన్ కళ్యాణ్ వీరాభిమాని తెలియజేయడం జరిగిందన్నారు. కదిరి నియోజకవర్గం, తనకల్లు మండలం, ముత్యాలవారి పల్లెలో జరిగిన ఈ ఘటనకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి అజయ్ దేవ, అతను జనసేన పార్టీకి చెందిన కార్యకర్త. మరచి జరిగిన సంఘటనను వైయస్సార్ పార్టీ కి ఆపాదించడం కూటమి ప్రభుత్వం నాయకులకు సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా వైఎస్ఆర్సిపి పై దుష్ప్రచారాన్ని మానుకొని జిల్లా అభివృద్ధిపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ టి డి పల్లి రంగనాథ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో సిఎస్ఐ చర్చియందు పాస్టర్ జాషువానాయక్ ఆధ్వర్యంలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో యేసయ్య సూత్రములు ఫాస్టర్ జాషువా నాయక్ ప్రజలకు బోధించారు. ప్రజలంతా ఐక్యమత్యంగా శాంతి స్వరూపంతో ముందుకు సాగాలని ఆయన తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా చర్చి యందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు పలు బహుమతులు అందజేశారు.

# కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పోలీసులు



పెద్ద వడుగురు మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా పి. జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడి మాకుల పల్లి సమస్యాత్మక గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామస్తులతో మమేకమైన ఎస్సై ఆంజనేయులు కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై చర్చిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతియుత వాతావరణం కొనసాగించడమే తన లక్ష్యం అని ఆయన తెలియజేశారు ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ ఓబుళపతి, మారుతి షేక్షా తదితరులు పాల్గొన్నారు.

# మురడిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**చర్చి పెద్దలకు రూ. 10000 విరాళం అందజేసిన క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీటీసీ తలారి గంగాధర్**

డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మురడి పంచాయతీలో గురువారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని ఎంపీటీసీ తలారి గంగాధర ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. అనంతరం ఎంపీటీసీ తలారి గంగాధర్ చర్చి పెద్దలకు, వేడుకలకు తన వంతు సహకారం గా రూ. 10000 రూపాయలు నగదును చర్చి పెద్దలకు అందజేశారు.. సందర్భంగా చర్చి పెద్దలు గంగాధర్ ను



ఘనంగా శాలవాలతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు డీలర్ చన్నవీర, తమ్మేపల్లి గోపాల్, పరంధామయ్య, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.